02 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 153 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని సందర్శించిన మోడీ



**రాయ్‌పూర్,నవంబర్ 1( వెలుతురు):** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని శనివారం ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. బిల్ కౌంటర్ ఊసేలేని

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సిఎం వినతి



**హైదరాబాద్,నవంబరు1( వెలుతురు)** తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై

# కారు షెడ్డుకు పోయింది...



**హైదరాబాద్,నవంబర్ 1( వెలుతురు):** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో రెండోరోజు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా అభివృద్ధి తదితర అంశాలతో పాటు బిఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. బోరబండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అజారుద్దీన్ ను మంత్రి చేసి మాట నిలబెట్టుకున్నా నని అన్నారు. కారు షెడ్డుకు పోయింది, బిల్లా రంగాలు ఆటోల్లో



*కాశీబుగ్గ తొక్కిసలాట దుర్ఘటన దురదృష్టకరం*

*తక్షణమే క్షతగాత్రులకు మెరుగైన వైద్యం సాయం అందించాలి*

*మృతుల కుటుంబాలను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది*

*కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్*

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01:

## దోచుకున్న బిఆర్ఎస్‌కు ఓటు అడిగే హక్కులేదు.



- బిఆర్ఎస్ బిజేపీ ఒక తానుముక్కలే
- పొంగులేటి సమక్షంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన మైనార్టీ యువత
- జూబీహిల్స్ నియోజకవర్గంలో పాదయాత్ర చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## అహానా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

- నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళ భోగం
- ఐదేళ్ల మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర
- బిఆర్ఎస్, బిజెపిలది లోపాయకారి ఒప్పందం
- కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన పిసిసి చీఫ్



### "క్రియేటివిటీ హబ్"గా

## హైదరాబాద్

- వీఎఫ్ఎక్స్, గేమింగ్ అభివృద్ధికి 'కో క్రియేటర్' గా ప్రభుత్వం
- రండి ఫ్యూచర్స్ ఫండ్, ఈస్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేద్దాం
- "ఇండియాజాయ్ 2025" ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు పిలుపు






### వ్యవసాయ శాఖ పరిధిలోని అన్ని కార్పొరేషన్లు

## సమర్థవంతంగా పనిచేయాలి

- నిరర్థకంగా మారిన ఆగ్రోస్ ను పునరుద్ధరణ చేస్తాం
- మొంథా తుఫాన్ ప్రభావంతో నష్ట పోయిన ప్రతి రైతును ఆదుకుంటాం
- ఆగ్రోస్ కార్యాలయం క్షేత్ర స్థాయి పర్యటనలో మంత్రి తుమ్మల వెల్లడి

## పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు

కాంగ్రెస్‌ది ముందునుంచీ ఇదే ధోరణి

ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



### జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక

## కట్ చేయడం ఖాయం

అహనాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన

ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు

మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,నవంబర్ 1( వెలుతురు):** అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి

## నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

- సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం సాగుతున్నా
- జాగృతి జనం బాటలో అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు



**కరీంనగర్,నవంబర్ 1( వెలుతురు):** జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టిన జాగృతి జనం బాట పాదయాత్ర జిల్లా పరిధిలోఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా

## తెలంగాణను ఎకో టూరిజం హబ్ చేస్తాం

### పర్యావరణాన్ని పరిరక్షిస్తూ... పర్యాటకాన్ని పెంపొందిస్తాం

### రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

**నర్సాపూర్ వెలుతురు నవంబర్ 01:** తెలంగాణను ఎకో టూరిజం హబ్ చేస్తామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. హైదరాబాద్ మహా నగరానికి అతి సమీపంలో ఉన్న నర్సాపూర్ అడవులను ప్రకృతి ప్రేమికులతో పాటు పర్యాటకులకు నచ్చేలా అర్బన్ ఎకో పార్క్ ను తీర్చిదిద్దామన్నారు. శనివారం ఆమె నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, కాటేజీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. పర్యాటకులను మరింతగా ఆకట్టుకోవడంతో పాటు ప్రముఖ పర్యాటక కేంద్రంగా నర్సాపూర్ అడవులను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం అర్బన్ ఎకో పార్కులో అధునాతన సౌకర్యాలతో కాటేజీల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. అటవీ శాఖ,ప్రైవేటు భాగస్వామ్యంతో అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. హైదరాబాద్-మెదక్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఈ అటవీ ప్రాంతాన్ని మరింత డెవలప్






## కృత్రిమ మేథ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

- మానవమేధస్సుకు అది సరితూగేది కానేకాదు
- సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రచారం తగదు
- రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న న్యాయమూర్తులు
- అమరావతి రాజధాని రైతుల పోరాటం అద్వితీయం
- విట్ స్నాతకోత్సవంలో విశ్రాంత జస్టిస్ ఎన్వి రమణ

## దారిద్ర్యరహిత రాష్ట్రంగా కేరళ

- అత్యంత దుర్భర పేదరిక నిర్మూలన
- వివిధ కార్యాక్రమాల ద్వారా దీనిని సాధించాం
- కేరళ అవతరణ దినోత్సవం సందర్భంగా సిఎం ప్రకటన
- అసెంబ్లీలో విజయన్ ప్రకటన...నిరసనగా విపక్షం వాకౌట్

**తిరువనంతపురం,నవంబర్1 (వెలుతురు):** దారిద్య్ర రహిత రాష్ట్రంగా కేరళ అవతరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో ప్రకటించారు. దేశంలో అత్యంత దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. కేరళ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం





**శ్రీకాకుళం,నవంబర్1( వెలుతురు):** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఘోరం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు మృతి చెందారు. కార్తీక మాసం ఏకాదశి శనివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. ఈ సమయంలో అకస్మాత్తుగా జనసందోహం పెరగడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ తొక్కిసలాటలో పలువురు భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో ఆలయ పరిసరాల్లో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతుంది. పోలీసులు సంఘటన జరిగిన ఆలయానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు.

### శ్రీకాకుళం జిల్లా

## కాశీబుగ్గలో ఘోరం

- స్థానిక వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట
- ఏకాదశితో భారీగా తరలివచ్చిన భక్తులు
- 9మంది మృతి..పలువురికి గాయాలు
- క్షతగాత్రలను ఆస్పత్రికి తరలించి చికిత్స
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు
- కాశీబుగ్గకు చేరుకున్న మంత్రి అచ్చన్నాయుడు

కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

### వైకాపా

## ఓ పెద్ద ఫేక్ పార్టీ

వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణిలో చంద్రబాబు



**సత్యసాయి,నవంబర్1( వెలుతురు):** వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ పార్టీకి

## పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు

**హైదరాబాద్,నవంబర్ 1( వెలుతురు):**

పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

## రాయ్‌పూర్ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని సందర్శించిన మోడీ

ఆస్పత్రులుగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రులలో ఒకటైన ఆసుపత్రి ఇది. ఈ సందర్భంగా చిన్నపిల్లల గుండె సంబంధ శస్త్రచికిత్సలకు ప్రత్యేకమైన ఈ ఆస్పత్రిలో ఆపరేషన్లు పూర్తయి ఆరోగ్యంగా ఉన్న చిన్నారులతో పీఎం సమావేశమయ్యారు. తొలుత ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానిని వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన్ సాయి ఆహ్వానం పలికారు. అనంతరం సత్యసాయి ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి సత్యసాయి చిత్ర పటాన్ని అందజేశారు. ముందుగా ప్రధాని భగవాన్ సత్యసాయి బాబా విగ్రహానికి మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం చికిత్స పొందిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి ప్రశ్నలకు ఓపిగ్గా సమధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్య సాయి సంజీవనీ హాస్పటల్స్ ట్రస్టుల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు.

## అహనా పెళ్ళంట సీన్ బిఆర్ఎస్‌దే

**హైదరాబాద్,నవంబర్ 1( వెలుతురు):**

అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.

## నేను తెలంగాణ ప్రజల బాణాన్ని

ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని పేర్కొన్నారు. నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. ప్రజల కోసం, సమాజం కోసం నా గొంతు వినిపిస్తూనే ఉంటానని కవిత స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం అన్ని వర్గాల వారినీ కలుపుకొని ముందుకు సాగుతున్నాం. విద్య, వైద్యం వంటి కీలక అంశాలు ఇంకా జనాల మధ్య లోతుగా చేరాల్సి ఉందని కవిత తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడడంలో మాజీ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేసిన ఆమె, ఆర్టీసీ విభాగంలో ఉన్న సమస్యలపై విప్లవాత్మక ఆలోచన అవసరమని సూచించారు. సామాజిక తెలంగాణను సాకారం చేయడం మనందరి బాధ్యతని అన్నారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా రావడానికి మనం అందరం కృషి చేశాం. కానీ కరీంనగర్ జిల్లాలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు ఈ సమస్యలపై దృష్టి పెట్టాలని వ్యాఖ్యానించారు. పంటనష్టంతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు చనిపోతే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గురుకుల పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్రంలో మైనారిటీ సమస్యలను పట్టించుకోవాలి. మైనారిటీ అభివృద్ధికి కనీసం రూ.2,000 కోట్లు కేటాయించాలి. ఎన్నికలు సమీపించాకే మైనారిటీలు గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. తన రాజకీయ పరిస్థితిపై స్పందిస్తూ కవిత ఇప్పుడు నాకు ఎలాంటి బంధనాలు లేవు.. నేను ఫ్రీ బర్డ్‌ని. పర్యావరణ పరిరక్షణను మా జాగృతి ప్రాధాన్యంగా తీసుకుంటుంది. తెలంగాణలో రాజకీయ శూన్యత నెలకొంది, ప్రజల గొంతుకగా మారబోతున్నాం అని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో పంటనష్టం జరిగినా, అక్కడి ఎమ్మెల్యేలు స్పందించలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు కార్మిక చట్టాలపై స్పందించలేదని వ్యాఖ్యానించారు. ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై ప్రభుత్వం నిశ్శబ్దంగా వ్యవహరిస్తోందని కవిత పేర్కొన్నారు. తన ఎమ్మెల్సీ పదవీ రాజీనామా అంశంపై మళ్లీ చైర్మన్, స్పీకర్‌లను కలుస్తానని తెలిపారు.

## వ్యవసాయ శాఖ పరిధిలోని అన్ని కార్పొరేషన్‌లు సమర్ధవంతంగా పనిచేయాలి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01:**

వ్యవసాయ శాఖ పరిధిలో గల అన్ని కార్పొరేషన్ లు సమర్ధవంతంగా పనివేసేలా ప్రభుత్వం కార్యచరణతో ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. శనివారం ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా రైతాంగానికి సేవలు అందించిన ఆగ్రోస్ నిరర్ధకంగా మారిందని దాన్ని పునరుద్ధరణ చేసి మళ్ళీ రైతాంగానికి సేవలు అందించేలా ,తగిన కార్యాచరణ కోసం క్షేత్ర స్థాయిలో పర్యటన చేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి రైతుల కష్టాలు చూసారు.ప్రతి ఎకరాకు పది వేల రూపాయలు పంట నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. పత్తి రైతులు తేమ శాతం విషయంలో అప్రమత్తంగా ఉండాలని మద్దతు ధర దక్కాలంటే జాగ్రత్తగా పత్తి ఆరబెట్టుకోవాలని మంత్రి తుమ్మల రైతాంగానికి సూచించారు.

# శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘోరం

మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లలో నిర్లక్ష్యం ఉందా అనే దానిపై కూడా దర్యాప్తు కొనసాగుతుంది. ఈ తొక్కిసలాట ఘటనపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆరా తీశారు. అయితే, తిరుమలలో దర్శనం కాలేదని సొంతంగా పండా కుటుంబం పదేళ్ల క్రితం 12 ఎకరాల భూమిలో ఈ కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈరోజు కార్తీకమాసంలో వచ్చే ఏకదశి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో రెయిలింగ్ ఊడిపోయివడంతో కిందపడ్డారు. దీంతో పిల్లలతో సహా తొమ్మిది మంది చనిపోయారు. ఆలయం దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురు భక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంలో ఏడుగురు ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 8 మంది మహిళలు, 12 ఏళ్ల బాలుడు ఉన్నారు. సుమారు 25 మంది గాయపడినట్లు సమాచారం. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులను వై.చిన్నమ్మ, ఆర్.విజయ, ఎం.నేలమ్మ, డి.రాజేశ్వరి, సీహెచ్ పశోధామిగా గుర్తించారు. మరికొందరి వివరాలు తెలియాల్సి ఉంది.శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. 'ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించా లని అధికారులను ఆదేశించాను. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించా ల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరాను' అని చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్ (ట్వీట్టర్) వేదికగా స్పందించిన ఆయన.. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన తనను బాగా కలచివేసింది.. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. ఈ తొక్కిసలాటలో గాయాల పాలైన వారికి సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. అలాగే, శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిలాట దుర్ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందచేయాలని అధికారులకు ఆదేశాం.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలగా అండగా ఉంటుందని హోం మంత్రి అనిత హామీ ఇచ్చింది. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించాననని అన్నారు. ఆలయ తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు తక్షణం మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నాలుగేళ్ల క్రితం ఈ ఆలయ నిర్మాణాన్ని ధర్మకర్త హరిముకుంద్‌పండా ప్రారంభించారు. 12 ఎకరాల సొంత భూమిలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. సుమారు రూ.20 కోట్లతో దీనిని నిర్మించారు. కొత్తగా నిర్మించిన ఆలయంలో మే నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ప్రతి శనివారం ఈ ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తారు.

### కాశీబుగ్గ ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం నాడు తొక్కిసలాట జరిగి 10 మంది మృతిచెందడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన బాధాకరం. కుటుంబసభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. మృతులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50,000 చొప్పున పరిహారం అందజేస్తామని పీఎంఓ కార్యాలయం ప్రకటించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సైతం ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా, తొక్కిసలాటలో పలువురు గాయపడటం, వీరిలో కొందరి పరిస్థితి తీవ్రంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

## దారిద్ర్యరహిత రాష్ట్రంగా కేరళ

ఇప్పటివరకు 21,263 మందికి మొదటిసారిగా రేషన్ కార్డులు, ఆధార్, పెన్షన్లు వంటి ముఖ్యమైన పత్రాలు మంజూరు చేసిందని తెలిపారు. 4,394 కుటుంబాలకు జీవనోపాధి ప్రాజెక్టుల ద్వారా పని కల్పించామన్నారు. ప్రజలందరికీ సమాన హక్కులు నివాసం, విద్య, వైద్యం అందుతున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రం అత్యంత దుర్భర పేదరికం నుంచి బయటపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాగా కాంగ్రెస్ నేతృత్వం లోని ప్రతిపక్షాలు పినరయి విజయన్ ప్రకటనను తప్పుబట్టాయి. ప్రభుత్వం తప్పుడు ప్రకటనలతో ప్రజలను మోసం చేస్తోందని విమర్శించాయి. ప్రతిపక్ష నేత సతీశన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చేసిన ప్రకటన భారీ మోసం అని విమర్శించారు. ప్రభుత్వ ప్రకటనను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష నేతలు సభ నుంచి వాకౌట్ చేశారు. నవంబర్ 1న కేరళ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శనివారం శాసనసభలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఓ చారిత్రాత్మక ప్రకటన చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 నిబంధన కింద కేరళను తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా ఆయన అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సందర్భంగా విజయన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'ఒక శతాబ్దం క్రితం జరిగిన జాతీయోద్యమం నుంచి పుట్టుకొచ్చిన ఆలోచన నుండే భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో.. దానిని సాధించడానికి దీర్ఘమైన, తీవ్రమైన పోరాటాలు జరిగాయి. ఆ పోరాటాల ఫలితమే ఐక్య కేరళ ఏర్పడింది. మలయాళీల కల సాకారమైంది. ఐక్య కేరళ ఆవిర్భవించి నేటికి 69 సంవత్సరాలు. కానీ ఈ సంవత్సరం కేరళ అవతరణ దినోత్సవం కేరళ ప్రజలకు, ఒక నవ యుగానికి ప్రారంభంలాంటిది. కేరళను భారతదేశంలోనే మొట్టమొదటి తీవ్ర పేదరికం లేని రాష్ట్రంగా మార్చడంలో మనం విజయం సాధించాము. ఈరోజు జరుపుకునే అవతరణోత్సవం ఓ చారిత్రాత్మకం. చరిత్రలో ఒక స్థానాన్ని ఏర్పర్చుకుందని అన్నారు. శాసనసభ అనేక చారిత్రాత్మక చట్టాలు, విధాన ప్రకటనలకు సాక్ష్యంగా నిలిచింది. నవ కేరళ సృష్టిలో మరో మైలురాయిని గుర్తించే సమయంలో అసెంబ్లీ ఇప్పుడు సమావేశమైంది. 2021లో కొత్త మంత్రిత్వశాఖ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలి మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల్లో తీవ్ర పేదరికన నిర్మూలన ఒకటి. శాసనసభ ఎన్నికల సమయంలో.. ప్రజలకు ఇచ్చిన అతి ముఖ్యమైన వాగ్దానాలలో ఒకదాన్ని నెరవేర్చడానికి ఇది నాంది కూడా. స్థానిక స్వపరిపాలన శాఖ నాయకత్వంలో, కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ సమన్వయంతో కేవలం రెండు నెలల్లో తీవ్ర పేదరికంలో నివశిస్తున్న కుటుంబాలను గుర్తించే పక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఈ ప్రయత్నంలో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కుటుంబశ్రీ కార్మికులు, స్వచ్ఛంద సేవకులు, అధికారులు సహా ఇతరులు కూడా భాగస్వాములయ్యారు. ఈ పక్రియలో ప్రజాభాగస్వామ్యం కనిపించింది. మొదటగా వడక్కంచెరి మునిసిపాలిటి, అంచుతెంగు, తిరునెల్లి గ్రామ పంచయతీలలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాం. ఆ తరువాత రాష్ట్రం మొత్తానికి విస్తరించాం. సమాజంలో అన్ని వర్గాల నుండి తీసుకున్న సమిష్టి అభిప్రాయాలు, సూచనల ద్వారా లబ్దిదారుల కుటుంబాలను గుర్తించి చారిత్రాత్మక ప్రాజెక్టును ప్రారంభించాం అని విజయన్ అసెంబ్లీలో అన్నారు. అయితే తీవ్ర పేదరిక రహిత రాష్ట్రంగా కేరళను సిఎం ప్రకటించడంపై ప్రతిపక్షాలు విమర్శించాయి. ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతలు ఇది మోసం అని మండిపడ్డారు. ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలపై సిఎం విజయన్ స్పందించారు. ప్రతిపక్షనేత వ్యాఖ్యలు అప్రస్తుతమని విజయన్ తోసిపుచ్చారు. దీనిపై ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో అర్థంకావడం లేదని అన్నారు. ఇది ఒక చారిత్రాత్మకమైన ప్రకటన. ప్రపంచానికి తెలియజేయడానికి అసెంబ్లీలో ప్రకటించాం. ప్రతిపక్షనేత వి.డి సతిశన్ దానిని మోసం అనే అంటారు. ఎందుకంటే అది అతనికి అలవాటు అని సిఎం అన్నారు. ఈ సందర్భంగా ఈ ప్రభుత్వం తాను నెరవేర్చగల వాగ్దానాలను మాత్రమే చేస్తుంది. చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తుంది. ఇప్పుడు ఇప్పటికే సాధించిన వాటిని నిలబెట్టుకోవడానికి చర్యలు తీసుకుంటాము అని విజయన్ పేర్కొన్నారు. ÷ూష్ట్ర అవతరణ దినోత్సవం నాడు.. చారిత్రాత్మక ప్రకటన చేసిన రోజున.. నేడు ప్రతిపక్షాలు అసెంబ్లీని బహిష్కరించడాన్ని పార్లమెంటు వ్యవహారాల మంత్రి ఎం.బి రాజేష్ విమర్శించారు. ఇది చరిత్రలో నిలిచిపోతుంది. చరిత్ర ప్రతిపక్షాన్ని దోషులుగా ప్రకటిస్తుంది అని అన్నారు.

## కృత్రిమ మేథ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

**అమరావతి,నవంబర్ 1( వెలుతురు):**

కృత్రిమ మేధ వంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో న్యాయమూర్తులు ఒత్తిళ్లు, వేధింపులు ఎదుర్కొన్నారని... కొందరు బదిలీ అయ్యారని, సంబంధం లేకపోయినా రాజకీయ కుట్రలకు బలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. బాధ్యతగా పని చేయటం కూడా కొన్నిసార్లు వ్యక్తిగతమైన బాధగా మిగిలిపోతుందన్నారు. రాజధాని అమరావతి కోసం పోరాటం చేసిన రైతులకు న్యాయం చేసే క్రమంలో న్యాయమూర్తులు కూడా ఇబ్బందులకు గురయ్యారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అలాంటి క్లిష్ట సందర్భాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేశారని గుర్తు చేశారు. అమరావతిలోని విట్ యూనివర్సిటీ ఐదో స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ ఎన్వీ రమణ .. యూనివర్సిటీలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్తిమ మేథ వంటి సాంకేతికత మనుషులకు ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాబోదని అభిప్రాయపడ్డారు. ఎంఐటీ తాజా అధ్యయనం ప్రకారం, జనరేటివ్ ఎఐను తమ వ్యాపారాల్లో ప్రవేశపెట్టిన సంస్థల్లో 95 శాతం విఫలమయ్యాయని.. 5 శాతం సంస్థలు మాత్రమే ఆదాయం పెంచుకున్నాయని తెలిపారు. కృత్రిమ మేధస్సు అనేది మానవ మేధస్సుకు ఒక సాధనం మాత్రమేనని స్పష్టం చేశారు. పూర్తిగా ఏఐ మీద ఆధారపడితే మానవ ఆలోచనా శక్తిని కోల్పోతామన్నారు. కృత్రిమ మేధస్సును భావోద్వేగాలతో సమతుల్యం చేయకుంటే మానవ జీవితం, గౌరవం కూడా వస్తువులా మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక రాజధాని అమరావతి గురించి మాట్లాడుతూ..కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతమంతా తనకు పరిచయమేనని.. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో కృష్ణా నదిలో ఉన్న దీవుల్లో రహస్య సమావేశాలు నిర్వహించిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ గడ్డ తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, ఎన్నో పాఠాలు నేర్పిందని... ఇక్కడి ప్రజల నుంచి ఎప్పుడూ స్ఫూర్తి పొందుతానని తెలిపారు. రాజధానిని నిలబెట్టుకోవటం కోసం ఈ ప్రాంత రైతులు చేసిన పోరాటాన్ని జస్టిస్ రమణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారసత్వంగా వచ్చిన భూమిని రాజధాని కోసం త్యాగం చేసిన రైతులు... అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా రో÷-డడెక్కారని, పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అమరావతి వీధుల్లో జరిగిన ఉద్యమం స్వాతంత్ర్యం తర్వాత దక్షిణ భారతదేశంలో జరిగిన అతి పెద్ద, సుదీర్ఘ పోరాటమని అభివర్ణించారు. ప్రభుత్వ యంత్రాంగాల నుంచి ఒత్తిళ్లు వచ్చినా ఓర్పు, సహనం, నిబద్ధతతో వెనుకడుగు వేయని అమరావతి రైతుల ధైర్యానికి వందనం చేస్తున్నట్లు చెప్పారు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలన అనేది నిరంతర పక్రియ అని, అధికారం మారినప్పుడు విధానాల్ని మార్చటం తప్పని జస్టిస్ రమణ స్పష్టం చేశారు. అలా చేస్తే వృద్ధి ఆగిపోవటంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు. అధికార వ్యవస్థను ప్రతీకార రాజకీయాల కోసం ఉపయోగించకూడదని వ్యాఖ్యానించారు. దేశంలో న్యాయపాలన ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి, క్వాంటం టెక్నాలజీ వంటి అంశాలపైనా జస్టిస్ రమణ మాట్లాడారు. విట్ వంటి సంస్థలు కూడా గత ఐదేళ్లు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాయని తెలిపారు. నేటి సమాచార యుగంలో సైతం ఖచ్చితమైన సమాచారం పొందడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు. వార్తల వక్రీకరణ, పార్టీలకు అనుగుణంగా పనిచేసే మీడియా ప్రజాస్వామ్యానికి హానికరమన్నారు. స్వేచ్ఛ పేరుతో సామాజిక మాధ్యమాల్లో ప్రతి అంశాన్ని ట్రోల్ చేయటం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయటం, మానసిక వేదనకు గురిచేయటం సరికాదన్నారు. సమాచార సృష్టి పేరుతో అత్యల్ప స్థాయికి దిగజారిపోయామని ఆవేదన వెలిబుచ్చారు. సోషల్ మీడియాకు బానిసలైన వారు డిజిటల్ ప్రపంచం నుంచి బయటకు రాలేకపోతున్నారన్నారు. కంటెంట్ నిజస్వరూపం ఇప్పుడు సమస్యగా మారిందని... ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేయటం, డీప్ ఫేక్ వంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఇలాంటి సమయంలో బాధితులకు సాయం చేసే సమర్థమైన న్యాయ యంత్రాంగం లేదని, ఆన్ లైన్‌ను నియంత్రించటం కష్టమైందన్నారు.

## వైకాపా ఓ పెద్ద ఫేక్ పార్టీ

ఏమీ దొరకటం లేదని.. వారి జీవితమే ఫేక్ అని ఎద్దేవా చేశారు. శనివారం సత్యసాయి జిల్లాలోని పెద్దన్నవారి పల్లిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి తనపై నెట్టేశారని ఫైర్ అయ్యారు సీఎం చంద్రబాబు. సాక్షిలో గుండెపోటు అని వస్తే తానూ నమ్మేశానని.. తానెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయని స్పష్టం చేశారు. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్‌ని దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగేశారని... ఆధారాలు చెరిపేశారని విమర్శించారు.

వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారని మండిపడ్డారు. వివేకా హత్య ఘటనలో ఏమరుపాటుకు గురయ్యామని చెప్పుకొచ్చారు. కోడికత్తి డ్రామా, గులకరాయి డ్రామాలు ఆడారని విమర్శించారు. అలాంటి వాళ్లకు రాజకీయాలు చేసేందుకు అర్హత ఉందా..? అసలు వారికి పార్టీగా ఉండే అర్హత ఉందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగుతుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానని స్పష్టం చేశారు.

రాయలసీమ ఫ్యాక్షన్‌ను, హైదరాబాద్‌లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచివేశానని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. అందుకే నక్సల్స్ అలిపిరిలో తనపై క్లైమోర్‌మైన్స్ పేల్చారని చెప్పుకొచ్చారు. నేరస్తులే రాజకీయ పార్టీ పెట్టి రాజకీయ అండతో నేరాలు చేస్తూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కర్నూలులో బస్సు దగ్ధం ఘటన జరిగితే అందులోనూ ఫేక్ ప్రచారాలకు తెరదీశారని ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారని తెలిపారు. ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి ఫేక్ వ్యక్తులు దుష్ప్రచారం చేస్తుంటే ప్రతీ రోజూ చెప్పుకోవాలా..? అని ఆగ్రహించారు. వైసీపీకి ఓ పాంప్లెట్ ఉందని... ఓ ఛానల్ కూడా ఉందని... కానీ ఆ వ్యక్తులు బయటకు వచ్చి తమకు ఛానల్ లేదని, పేపర్ లేదని ఫేక్ ప్రచారం చేసుకుంటున్నారని సీఎం చంద్రబాబు ఎద్దేవా చేశారు.వాహనాల రిజిస్ట్రేషన్ల అంశంపైనా కేంద్ర ప్రభుత్వానికి కూడా ఓ లేఖ రాస్తానని చెప్పుకొచ్చారు. పేపర్, ఛానల్ ద్వారా శవరాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

మరో ఘటనలో కమ్మ కాపు మధ్య కుల విద్వేషాలు రగిల్చేలా ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వాళ్లు నిద్రలేస్తే చాలు దుష్ప్రచారానికి తెగబడుతూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి రోజూ తమ ప్రభుత్వంపై బురద వేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇక ఏమాత్రం ఉపేక్షించబోనని... అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయని... అన్నిటినీ బయటపెడతామని హెచ్చరించారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో జగన్ అండ్ కో చిల్లర రాజకీయాలు చేస్తున్నారని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

https://epaper.velthuru.com

జనరల్ వార్తలు

వెలుతురు

## కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు.

**- జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01:** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా శనివారం రోజున శ్రీనగర్ కాలనీలోని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తో పాటు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాష్ట్ర నాయకులు మనోహర్ రెడ్డి, రాష్ట బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాని కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. మహిళలకు రూ.2500 లు, చదువుకునే విద్యార్థినులకు స్కూటీ లు, పెన్షన్ ల పెంపు, నిరుద్యోగ భృతి, ఇలా ఒకటికాదు రెండు కాదు 420 హామీలను ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చ లేదని అన్నారు. నిన్న ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధాంగా బ్లాక్ మెయిల్ ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుంటే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని చెప్పడం కాంగ్రెస్ పార్టీ చేతకాని తనానికి నిదర్శనం అని అన్నారు. దేశ భద్రత విషయంలో సైతం అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. దేశానికి వ్యతిరేకంగా మాట్లాడే రేవంత్ రెడ్డికి దేశంలో ఉండే అర్హత కూడా లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికల్లో ఓట్లతో బుద్ధి చెప్పాలని, కమలం పువ్వు గుర్తుపై ఓటువేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి నీ గెలిపించి ప్రశ్నించే గొంతుకకు బలం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాదిగ సంఘాల మద్దతు దండోరా

**- కాంగ్రెస్ పార్టీకి మూకుమ్మడిగా మద్దతు ప్రకటించిన మాదిగ దళిత సంఘాలు**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01:**
ఎస్సీ వర్గీకరణ అంశంలో కట్టుబాటుతో ముందడుగు వేసిన కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని నేతలు స్పష్టం చేశారు. మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన మాదిగ సంఘాల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. శాలివాహన నగర్‌లో జరిగిన ఈ సమావేశంలో మాదిగ దండోరా, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా, టి.ఎం.ఆర్.పి.ఎస్, ఉస్మానియా యూనివర్సిటీ టీజీ ఆర్ఎస్ఏ వంటి 9 దళిత సంఘాల ప్రతినిధులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సమావేశానికి ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాథ్, ఎమ్మెల్యేలు విజయ రామరావు, మక్కన్ సింగ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, మాజీ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐసీసీ పరిశీలకుడు , ఎంపీ విశ్వనాథ్ మాట్లాడుతూ ... "జూబ్లీహిల్స్ నుండి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను ఘన విజయం సాధించేలా ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలి," అని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్, వార్డు స్థాయిలో ప్రజలతో నేరుగా కలసి, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రచార కార్యక్రమాలను పద్ధతి ప్రకారం, రోజువారీ షెడ్యూల్ ఆధారంగా అమలు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. మాదిగ దండోరా నాయకులు మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణపై చూపిన దృఢ సంకల్పం మాదిగ వర్గాలకు నూతన ఆశ కలిగించింది. అందుకే జూబ్లీహిల్స్‌లోని ప్రతి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం మేమంతా కృషి చేస్తున్నాం," అన్నారు. రాబోయే రోజుల్లో దళిత వర్గాల ఓటర్లను ఒకే వేదికపై చేర్చి భారీ మాదిగ దండోరా సభ నిర్వహించాలనే నిర్ణయం కూడా తీసుకున్నారు. ఈ సభలో రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ఇటుక రాజు, దేవినేని సతీష్ , బాలరాజు, సత్యం తో పాటు ఆయ సంఘాల రాష్ట నాయకులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారన్గ్ ÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు.

ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని గ్÷ర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

## హైదరాబాద్‌లో ప్రారంభమైన వేవ్స్ యానిమేషన్ బజార్- ఇండియా జాయ్-2025 8వ ఎడిషన్

**- త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ (ఐఐసీటీ)**

**- భారతీయ సినిమాకు పెరుగుతున్న పైరసీ ముప్పును ఎదుర్కోవడానికి అవిశ్రాంత కృషి**

**- సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు**






**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01, :** గేమింగ్, యానిమేషన్, డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమల వృద్ధిని మరింత బలోపేతం చేయడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ (ఐఐసీటీ) ప్రాంతీయ కేంద్రాన్ని త్వరలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు శనివారం ప్రకటించారు. హైటెక్స్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన వేవ్స్ యానిమేషన్ బజార్, ఇండియా జాయ్–2025 8వ ఎడిషన్ ప్రారంభ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన శ్రీ సంజయ్ జాజు... "దేశంలో మొట్టమొదటి సారిగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ ను దేశవ్యాప్తంగా ప్రారంభిస్తున్నాం. త్వరలోనే ఒక శాఖను హైదరాబాద్‌లోనూ ఏర్పాటు చేస్తున్నాం" అని ప్రకటించారు. ఏవీజీసీ రంగాన్ని ప్రోత్సహించడంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ సహకారాన్ని, తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాలను ప్రముఖంగా ప్రస్తావించిన శ్రీ సంజయ్ జాజు... భారత యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ (ఏవీజీసీ) వ్యవస్థకు కేంద్రంగా హైదరాబాద్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూనే ఉందన్నారు. ఇది దేశ సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడుతుందని శ్రీ సంజయ్ జాజు తెలిపారు. "దేశంలో మీడియా– వినోద రంగం వేగంగా విస్తరిస్తోంది. ఇది మన దేశ సాఫ్ట్ పవర్ వ్యక్తీకరణలో కీలకం" అని ఆయన వ్యాఖ్యానించారు. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ రూపొందించిన వేవ్స్ కార్యక్రమాన్ని గురించి శ్రీ సంజయ్ జాజు మాట్లాడుతూ... ఈ కార్యక్రమం సృజనాత్మకత, డిజిటల్ ఆవిష్కరణల్లో దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుతుందన్నారు. "భారతీయ సినిమా, సృజనాత్మక సాంకేతికతను ముందుకు నడిపించడంలో దక్షిణ భారతం... ముఖ్యంగా హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుంది. ప్రపంచ స్థాయి స్టూడియోలు, ఆవిష్కరణలు, కళాత్మక నైపుణ్యాన్ని ప్రోత్సహించే విధానపరమైన ప్రణాళికల మద్దతుతో అనేక పాన్-ఇండియా సినిమాలు హైదరాబాద్ నుంచి వచ్చాయి" అని ఆయన తెలిపారు. ఐపీఎల్ భారత క్రికెట్టును మార్చివేసినట్లే, వేవ్స్ కార్యక్రమం సృజనాత్మకతను సాంకేతికతతో అనుసంధానించడం ద్వారా... సహకారం, ఆవిష్కరణల కోసం ప్రపంచస్థాయి వేదికను అందించడం ద్వారా... భారతీయ చలనచిత్ర పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. మీడియా-వినోద రంగంలో అంకురసంస్థల ఇంక్యుబేషన్, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ (ఐఐసీటీ), టీ-హబ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. కంటెంట్ సృష్టికర్తలను కొనుగోలుదారులు, ఓటీటీ వేదికలతో అనుసంధానించే ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్ అయిన వేవ్స్ బజార్‌ను ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సంజయ్ జాజు ప్రారంభించారు. సృష్టికర్తలు తమ పని ద్వారా లాభపడేందుకూ, సాధికారత కల్పిస్తూ... పరిశ్రమ వృద్ధిని వేగవంతం చేయడం ఈ వేదిక లక్ష్యం. అనంతరం తెలుగు, మలయాళ చిత్ర నిర్మాతలతో నిర్వహించిన ఐఎఫ్ఎఫ్ఐ రౌండ్ టేబుల్ సమావేశానికి శ్రీ సంజయ్ జాజు అధ్యక్షత వహించారు. ఐఎఫ్ఎఫ్ఐ–2025 కోసం జపాన్‌ను భాగస్వామ్య దేశంగా ప్రకటించారు. రాబోయే వేవ్స్ కార్యక్రమం సృజనాత్మకత, సాంకేతికతను సమగ్రపరచడం ద్వారా భారతీయ సినిమాను పూర్తిగా మార్చివేస్తుందని ఆయన అన్నారు. భారతీయ సినిమాకు పెరుగుతున్న పైరసీ ముప్పును ఎదుర్కోవడానికి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. బహుభాషా చలనచిత్రాల సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు ప్రక్రియను మరింత క్రమబద్ధీకరించడానికి, సరళీకృతం చేయడానికి మంత్రిత్వ శాఖ కొత్త వ్యవస్థను ప్రవేశపెడుతోందన్నారు. వేవ్స్ యానిమేషన్ బజార్, ఇండియా జాయ్–2025 కార్యక్రమాలను సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహిస్తున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం చలనచిత్రాలు, ఇ-స్పోర్ట్స్, వీఎఫ్ఎక్స్, యానిమేషన్, ఓటీటీ, కామిక్స్, అభివృద్ధి చెందుతున్న ఇతర డిజిటల్ వినోద రంగాల్లో భారత సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను ప్రదర్శిస్తుంది. తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు... తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, నిర్మాత శ్రీ దిల్ రాజు... నటుడు శ్రీ తేజ సజ్జా... టీవీఏజీఏ, తెలుగు సినీ పరిశ్రమలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాపై దుష్ప్రచారంలో బీజేపీ, బీఆర్ఎస్ పోటీ

**- ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకే సీఎం వ్యాఖ్యల వక్రీకరణ**

**- ఏ ఒక్క సంక్షేమ పథకం ఆగలేదు ఆగదు కూడా**

**- ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఈ డైవర్షన్ డ్రామా**

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**





**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెజార్టీని పెంచుకునేందుకు కాంగ్రెస్ పని చేస్తుంటే... బీజేపీ, బీఆర్ఎస్ మాత్రం మాపై తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పోటీ పడుతున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎద్దేవా చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డిగూడలోని శాలివాహన నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమ స్వార్థ రాజకీయాల కోసం బీఆర్ఎస్, బీజేపీ అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఈ ఉప ఎన్నికల్లో లబ్ది పొందేందుకే ఇప్పుడు కొత్త డైవర్షన్ డ్రామాకు తెరదీశారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తమకు అనుకూలంగా వక్రీకరించుకొని మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మా ప్రభుత్వం ప్రజలకు మంచి చేసే ఏ ఒక్క ప్రధాన సంక్షేమ పథకాన్ని రద్దు చేయలేదని, ఆపలేదన్నారు. అలాంటి ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గారు యుద్ధం చేసి గెలిచిన చక్రవర్తిలా ఫీల్ అవుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నేను రాజు కాదు అని ప్రజల సొమ్ముకు ధర్మకర్త మాత్రమే అని ఇప్పటికే ఎన్నోసార్లు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటామని, ఈ విషయంలో మా చిత్తశుద్ధిని శంకించే అర్హత బీఆర్ఎస్ కు గానీ బీజేపీకి గానీ లేదన్నారు. ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికీ అన్యాయం జరగదని, జరగనివ్వమన్నారు. అక్రమ నిర్మాణాలు తొలగించే ముందు, పేదలకు పునరావాసం కల్పించాకే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో అధికారుల అత్యుత్సాహాన్ని సహించమన్నారు. ఇప్పటికైనా ప్రజల తీర్పును గౌరవించి, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించాలని కోరారు.

ప్రతిపక్షాల జూటా మాటలు నమ్మి మోసపోవద్దని, తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే అజెండాగా ముందుకెళు_న్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కు మద్దతు తెలిపిన మాదిగ దండోరా, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా, టి.ఎం.ఆర్.పి.ఎస్, ఉస్మానియా యూనివర్సిటీ టీజీఆర్ఎస్ఏ తదితర 9 దళిత సంఘాల ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఏఐసీసీ ఇంచార్జ్ విశ్వనాథ్, ఎమ్మెల్యేలు విజయ రామరావు, మక్కన్ సింగ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, మాజీ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.


## త్వరలో రోడ్డు భద్రతపై "అరైవ్ అలైవ్" అనే కార్యక్రమం

**- డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి ఐపిఎస్**

**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 1:**




డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ బి.శివధర్ రెడ్డి రోడ్డు భద్రతపై "అరైవ్ అలైవ్" (Arrive Alive) అనే నూతన అవగాహనా కార్యక్రమాన్ని ప్రకటించారు. పోలీస్ ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రోడ్డు భద్రత నిపుణులు తదితరులు పాల్గొన్న సమావేశం శనివారం నాడు డిజిపి కార్యాలయంలో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య ప్రతి సంవత్సరం వివిధ సంఘటనలలో హత్యలకు గురయ్యే వారి సంఖ్య కన్నా పదిరెట్లు ఎక్కువగా ఉందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో రోడ్డు భద్రతను ప్రజా ప్రాధాన్య అంశంగా తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు "అరైవ్ అలైవ్" రాష్ట్ర వ్యాప్త ప్రచార కార్యక్రమం వచ్చే డిసెంబర్ నెలలో 15 రోజులపాటు నిర్వహించనున్నామని డిజిపి తెలిపారు. నవంబర్ 16 వ తేదిన జరిగే ప్రపంచ రోడ్డు భద్రతా బాధితుల స్మారక దినం సందర్భంగా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయనున్నామన్నారు. ఈ ప్రచారం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, నియమాలను కచ్చితంగా పాటించేటట్టు చేయటం, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను – ముఖ్యంగా Defensive Driving విధానాన్ని ప్రోత్సహించటం, ప్రమాదాలను తగ్గించటం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించుకున్నామని తెలిపారు. Arrive alive కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలాగ చేపట్టాలని అన్నారు. పోలీసు శాఖ, రవాణా శాఖ, corporate సంస్థలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పరస్పర సమన్వయంతో ముందుకు వెళ్లాల్సి ఉందని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తమ ఆలోచనలను సమీకరించి, సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి నవంబర్ 9 లేదా 10న జరిగే తదుపరి సమావేశంలో చర్చించాలని డిజిపి సూచించారు. అంతేకాకుండా వివిధ ప్రాంతాల్లో అమలులో ఉన్న రోడ్డు భద్రతకు సంబంధించి ఉత్తమ విధానాలను పరిశీలించి, తెలంగాణలో అనుసరించదగిన మార్గాలను రూపొందించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పలు సూచనలు చేశారు. శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ జారీకి ముందు డ్రైవర్‌లకు తప్పనిసరిగా డ్రైవింగ్ విద్యా శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఆ శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు ఇవ్వాలని సూచించారు. పాఠశాల స్థాయిలోనే రోడ్డు భద్రతా విద్యను పాఠ్యాంశంగా చేర్చటం, ప్రజల్లో అవగాహన పెంచేందుకు రోడ్డు భద్రతా పార్కులను ప్రారంభించాలన్నారు. అదే విధంగా, ప్రతి వాహన డ్రైవర్ 'సేఫ్టీ కనెక్ట్' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత యాప్‌ను ఉపయోగించాలన్నారు. ఈ యాప్ డ్రైవింగ్ విధానాన్ని పర్యవేక్షించి, భద్రతా ప్రమాణాలను పాటించేందుకు సహకరిస్తుందన్నారు. సోషల్ మీడియా వేదికల ద్వారా రోడ్డు భద్రతా నియమాలపై విస్తృత ప్రచారం చేయాలని, #ArriveAliveTG వంటి ప్రత్యేక హ్యాష్‌ట్యాగ్‌లను ఉపయోగించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని ప్రతినిధులు సూచించారు. ప్రయోజనకరమైన సూచనలను ఇచ్చిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అభినందించారు. రోడ్డు భద్రతపై సంయుక్త కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయటంలో పోలీస్ శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యం, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన



మరియు నియమాల అమలు , defensive driving — ఈ అంశాల సమన్వయమే రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కీలకమని డిజిపి స్పష్టం చేశారు. సమావేశంలో శాంతి భద్రతల అడిషనల్ డిజిపి శ్రీ మహేష్ ఎం.భగవత్, ఎడిజిపి (మల్టిజోన్–II) శ్రీ దేవేంద్ర సింగ్ చౌహాన్, ఐజిపి లు (మల్టిజోన్–I) శ్రీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, (ప్రొవిజనింగ్ & లాజిస్టిక్స్) డా. ఎం.రమేశ్, ఐజిపి (రైల్వే & రోడ్డు భద్రత) శ్రీ కె.రమేశ్ నాయుడు, జాయింట్ సీపీ (ట్రాఫిక్, హైదరాబాద్ సిటీ) శ్రీ డి.జోయెల్ డేవిస్, తదితర అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛంద సంస్థల తరఫున తన్మయి దీక్షిత్ (ఫౌండర్, సేఫ్టీ కనెక్ట్), నరేశ్ రాఘవన్ (టాప్ డ్రైవర్), మాల్కమ్ వోల్ఫ్ (రిటైర్డ్ స్క్వాడ్రన్ లీడర్), లోకేంద్ర సింగ్ (ఎచ్‌సీఎస్సీ వాలంటీర్), అనిల్ సూర్య (ఐటీ ప్రాజెక్ట్ మేనేజర్), వినయ వంగాల (సివిల్ యాక్టివిస్ట్), వినోద్ కనుముల (రోడ్డు భద్రత నిపుణుడు) తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం.. తుఫాన్ బాధితులను గాలికి వదిలేస్తే ఎలా?

చెరువులు, నాలుల కబ్జాకు గురవుతున్నాయని స్వయంగా ప్రకటిస్తున్న పాలకులు అందుకు తగ్గట్లుగా చర్యలు తీసుకోవడం లేదు. కబ్జాకోరులను ప్రభుత్వాలే రక్షిస్తూ గడుసు మాటలు మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు తలచుకుంటే కబ్జారాయుళ్లను తొలగించడం నిముషంలో పని. హైడ్రా చేస్తున్న పనిని అంతటా చేయించే బాధ్యత ఉందా లేదా అన్నది సిఎం రేవంత్ రెడ్డి ఆలోచించాలి. వరంగల్ జిల్లాలో వరదనష్టం సందర్భంగా కబ్జాలపై వ్యాఖ్యలు చేసిన సిఎం, అందుకు తగ్గట్లుగా ప్రణ్యాళిక సిద్దం చేసి చిత్తశుద్దిని చాటాలి. ఉత్పాతాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా సాయం ప్రకటించడం, అందరినీ ఆదుకున్నామని చెప్పడంతో సరిపెట్టేస్తున్నారు. ఇల్లు మునిగిని వారికి 15 వేలు పరిహారంగా తెలంగాణ సిఎం ప్రకటించారు. ఈ డబ్బుతో ఏం వస్తుందో అధికారులు, సిఎం రేవంత్ రెడ్డి చెబితే బాగుండేది. దెబ్బతిన్న ఇళ్లను, రైతులను ఆదుకునేందుకు కార్యాచరణ ప్రకటించడం లేదు. ఆక్రమణలను తొలగించాలన్న దానికి కూడా ప్రణాళిక లేదు. అలాగే ఎపిలో తుపాన్‌లో అధికారులు బాగా పనిచేశారని సిఎం చంద్రబాబు సర్టిఫికెట్లు ఇచ్చారు. అధికారులు పనిచేయడం వారి విధి. జీతాలు తీసుకుంటున్నారు. అయినా వెన్నుతట్టి ప్రోత్సహిం చాల్సిందే. ఇదే సమయంలో గ్రామాల వారీగా నష్టపోయిన వారి లెక్కలు తీసుకుని ఆదుకుంటే బాగుం టుంది. ఎందుకంటే తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు సామాన్యుల జీవితాలు చిగురుటాకులా వణికిపోతు



న్నాయి. వీరిని ఆదుకోవాలి. ఆదుకునే వరకు మనమంతా సంఘటితంగా ముందుకు సాగాలి. ప్రకృతి విపత్తులు చోటుచేసుకున్నప్పుడు బాధితులను అన్ని విధాల ఆదుకోవడమే అత్యంత ముఖ్యం. తుఫాన్ గండం గడిచింది కనుక గ్రామాల వారీగా తెలుగు రాష్ట్రాల్లో బాధితులను గుర్తించి వారిని ఆదుకోవాలి. పంటలను ఎంతమేరకు నష్టపోయారో లెక్కలు వేయాలి. ఎకరా పంటకు ఎంతపెట్టుబడి పెట్టారో గుర్తించాలి. అన్నదాతల విషయంలో అలసత్వం తగదు. తాజా మొంథా తుపాన్ కారణంగా వ్యవసాయం ముఖ్యంగా వరి, పత్తి తదితర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగింది. కోస్తాతో పాటు తెలంగాణ జిల్లాల్లో ఎక్కడ చూసినా నీట మునిగిన పైర్లు కనపడుతున్నాయి. గింజ పాలుపోసుకునే దశలో చోటుచేసుకున్న ఈ విపత్తుతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడింది. ఏ గ్రామానికి వెళ్లినా నిండా మునిగిపోయిన తమను ఆదుకోవాలంటూ కన్నీటితో విజ్ఞప్తులు చేస్తున్న అన్నదాతలే కనిపిస్తున్నారు. కొబ్బరి, అరటి తోటలు కూడా బాగా దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం పంటల బీమా పథకం కూడా రాష్ట్రంలో అమలులో లేకపోవడం గమనార్హం. ప్రభుత్వం తన వాటా కట్టకపోవడంతో ఈ పథకం ఆగిపోయింది. అలాగే మత్స్యకారులు తుపాన్ వల్ల దాదాపు వారం రోజులుగా వేట ఆగిపోయింది. ఉవ్వెత్తున ఎగిసిన అలల కారణంగా తీరంలో కట్టిఉంచిన బోట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల సముద్రపు ఉధృతికి కొట్టుకుపోయినట్లు వార్తలు వస్తున్నాయి. రొయ్యల రైతులు కూడా భారీగా నష్టపోయారు. సహాయ శిబిరాల్లో చేతిలో పెట్టే కొద్దిపాటి మొత్తం బాధితుల కన్నీరు తుడవడానికి ఏమాత్రం చాలదు. బాధితులకు సత్వర సాయం అందించాలి. ఈ మేరకు అవసరమైన ఎన్యూమరేషన్‌ను వెంటనే ప్రారంభించాలి. కేంద్రం నుండి ప్రకృతి విపత్తు సాయం ఇతోధికంగా అందేట్లు చూడాలి. ప్రధాని, ముఖ్యమంత్రితో ఫోన్‌లో మాట్లాడితే చాలదు. నిధులు మంజూరు చేసి ఆదుకోవడంలో కేంద్రం ఉదారంగా ముందుకు రావాలి. పంటనష్టపోయిన రైతులను పెద్ద మనసుతో ఆదుకోవాలి. గతంలో పెనుతుపానులు, వరదలు వచ్చినప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వ స్పందన అంతంతమాత్రంగానే ఉంది. సాయం కోసం ఏళ్లతరబడి ఎదురుచూడాల్సి వచ్చింది. ఈ సారి కూడా వట్టిమాటలతో సరిపెట్టకుండా పూర్తిసాయాన్ని తక్షణమే విడుదల చేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ముందుగానే అంచనా వేసినట్లుగానే మొంథా అల్లకల్లోలం సృష్టించింది. ప్రత్యేకించి కోస్తా జిల్లాలన్నింటి మీద తుపాన్ తీవ్ర ప్రభావం చూపినప్పటికీ, కోనసీమ, కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లినట్లు చెబుతున్నారు. నష్టానికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికలను ప్రభుత్వం రూపొందించాల్సి ఉంది. తుపాన్ కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా నివారించడం ఒక సానుకూల పరిణామం.

రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది తుపాన్ బాధితులుగా మారినట్లు, 76 వేల మందికి పైగా పునరావాస శిబిరాలకు తరలించినట్టు, తుపాన్ కారణంగా ముగ్గురు మృతి చెందినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంతో పోలిస్తే అధికార యంత్రాంగం ఈసారి మరింత అప్రమత్తంగా వ్యవహరించింది. పెనుగాలుల హెచ్చరికల నేపథ్యంలో జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి మంత్రుల వరకు మారథాన్ సమీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు దిశా నిర్దేశర చేశారు. రెవిన్యూ, విద్యుత్‌తో పాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఆశా, అంగన్‌వాడీ, పారామెడికల్ సిబ్బంది ప్రశంసనీయమైన కృషి చేశారు. కొందరు ఎంఎల్‌ఏలు, ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన నేతలు కూడా బాధిత ప్రజల వద్దకు వెళ్లడం, వారి కష్ట నష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేయడం మంచిదే. అయితే ఇదే చొరవతో ఇప్పుడు బాధితుల కన్నీళ్లు తుడవాలి. సామాన్యుల నుంచి రైతుల వరకు అనేకులు తీవ్రంగా నష్టపోయారు. వారిని గుర్తించి ఆదుకోవడం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం.

## ఆపరేషన్ సిందూర్ 2.0 కు సిద్దంగా ఉన్నాం

**- పాక్ ప్రేలాపనలపై ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేది**



**భోపాల్,నవంబర్1( వెలుతురు):**
అఫ్ఘానిస్థాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌పై నోరు పారేసుకుంటున్న పాక్‌కు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ మరోమారు గట్టి వార్నింగ్ ఇచ్చారు. పాక్ మళ్లీ ఏదైనా మూర్ఖపు చర్యకు దిగితే ఆపరేషన్ సిందూర్ రెండో రౌండ్‌కు తాము రెడీగా ఉన్నామని అన్నారు. ఆపరేషన్ సింధూర్ 2.0కు భారత సాయుధ దళాలు సిద్ధంగా ఉన్నాయి. త్రివిధ దళాధిపతులు సాయుధ దళాలను ముందుండి నడిపిస్తే మమల్ని ఎవరూ ఎదుర్కోలేరని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం రేవా జిల్లాలోని సైనిక్ స్కూల్‌ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు ఎప్పుడో భారత్ తప్ప ఇతరులెవరూ నిర్ణయించలేరని కూడా తేల్చి చెప్పారు. పాక్ తగిన గుణపాఠం నేర్చుకుందని తాము భావించినప్పుడే ఆపరేషన్ సిందూర్ ముగుస్తుందని అన్నారు. సైన్యానికి నేతృత్వం వహిస్తున్న లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ, నావికాదళాధిపతి అడ్మిరల్ దినేశ్ త్రిపాఠీ ఇద్దరూ 1970ల్లో కలిసి చదువుకున్నారు. అప్పట్లో రేవా సైనిక్ స్కూల్లో క్లాస్ 5ఏ తరగతిలో క్లాస్ మేట్స్‌గా ఉన్నారు. ఆ తరువాత ఇద్దరు అంచెలంచెలుగా ఎదుగుతూ సాయుధ దళాల అధిపతులయ్యారు. భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం ఉందని ఇటీవల పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ఈసారి యుద్ధంలో తాము గతంలో కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కూడా అన్నారు. ఈ నేపథ్యంలో భారత ఆర్మీ ఛీప్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడికి ప్రతీకారంలో భారత్ మే 6,7 తేదీల్లో ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు చేసి పాక్ పాలక వర్గానికి, అక్కడి ఉగ్రమూకలకు వెన్నులో వణుకు పుట్టించింది.

## శబరిమల ఆలయంలో బంగారం దొంగతనం

**- మాజీ ఇవోను అరెస్ట్ చేసిన క్రైమ్ బ్రాంచ్ పోలీసులు**



**తిరువనంతపురం, నవంబర్1( వెలుతురు):**
శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో బంగారం తాపడం పేరుతో జరిగిన మోసం కేసులో అధికారులు మాజీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సుధీశ్ కుమార్‌ను శనివారం అరెస్టు చేశారు. 2019లో శబరిమల ఈవోగా సుధీశ్ బాధ్యతలు నిర్వర్తించారు. తిరువనంతపురంలో క్రైం బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేపట్టి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అయ్యప్ప స్వామి వద్ద ఉన్న ద్వారపాలకుల విగ్రహాల సమాచారాన్ని దాచిపెట్టినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. బంగారు తాపడం ఉన్న ద్వారపాలకుల విగ్రహాలను.. కాపర్ షీట్లుగా దొంగ డాక్యుమెంట్లు సృష్టించినట్లు మాజీ ఈవోపై ఆరోపణలు ఉన్నాయి. ద్వారపాలకుల విగ్రహాల తాపడం కోసం వాటిని ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టికి అందజేశారు. వాస్తవానికి ఆ విగ్రహాలకు 1998లో గోల్డ్ ప్లేటింగ్ జరిగింది. అయితే మళ్లీ 2019లో ఆ విగ్రహాలను ఈవోగా ఉన్న సుధీశ్ వాటిని ఉన్నికృష్ణన్‌కు అందజేశారు. ఆ విగ్రహాలను రాగితో ప్లేటింగ్ చేసి ఉన్నట్లు చూపించి, వాటిని ఉన్న బంగారాన్ని మాజీ ఈవో తీసుకెళ్లినట్లు ఈ కేసులో ఆరోపణలు వచ్చాయి. శబరిమల మాజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బీ మురారి బాబును కూడా ఈ కేసులో అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మాజీ ఈవో కుమార్‌ను జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు.

## తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వృత్తి కులాలు కూలిపోయినవి ఎందుకో..?



**మన్నారం నాగరాజు**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనేది కోట్లాది ప్రజల కలల సాకారం. దశాబ్దాల పాటు సాగిన పోరాటం, వేలాది మంది విద్యార్థుల త్యాగాలు, అనేక మంది నిరసనలతో, నిరాహార దీక్షలతో వచ్చిన రాష్ట్రం అది. తెలంగాణ వస్తే మన కన్నీళ్లు తుడుస్తుందనే నమ్మకం ప్రతి గ్రామం, ప్రతి ఇంటిలో కనిపించింది. రాష్ట్రం వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి, రైతుల బతుకులు మారుతాయి, వృత్తి కులాలు తిరిగి బతుకుతాయి, దళితులు, బీసీలు, ఎంబీసీలు, మైనారిటీలు రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం పొందుతారు అన్న విశ్వాసం ప్రజల్లో మిక్కిలి గాఢంగా ఉండేది. కానీ సుమారు 12 సంవత్సరాలతెలంగాణ పాలన ఆ కలలను ఎంతవరకు నెరవేర్చిందో ఇప్పుడు సమీక్షించుకుంటే ఒక చేదు నిజం మాత్రమే బయటపడుతుంది, తెలంగాణ వచ్చింది కానీ వృత్తులు కూలిపోయాయి, తెలంగాణ వచ్చింది కానీ సమానత్వం రాలేదు,తెలంగాణ వచ్చింది కానీ నిరుద్యోగుల కన్నీళ్లు ఇంకా తుడవలేదు.

ఒకప్పుడు తెలంగాణ గ్రామాలు చేతివృత్తుల ఆధారంగా నిలిచేవి. ప్రతి గ్రామంలో కమ్మరి, కంచారి, చేనేతకారుడు, మంగలి, చాకలి, కురుమ, యాదవ , గౌడ్ ,వడ్డె, మత్స్యకారుడు అనే కులాల సమాహారం ఉండేది. వారు తమ వృత్తితోనే గ్రామ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టేవారు. పంట పండితే అందులో భాగం వారికి వచ్చేది. ఇది తెలంగాణ గ్రామీణ స్వయం ఆధార వ్యవస్థ. కానీ క్రమంగా యాంత్రీకరణ, మార్కెట్ ఆధిపత్యం, ప్రభుత్వ నిర్లక్ష్యం వంటివి ఈ వృత్తుల మూలాలను కొరికి తిన్నాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఈ వృత్తుల పునరుద్ధరణ కోసం ఏదైనా ప్రణాళిక రూపొందిస్తారని అందరూ ఆశించారు. కానీ ఆ ఆశ కూడా కాగితాల మీదే మిగిలిపోయింది.

ప్రభుత్వం ఆవిర్భావ సమయంలోనే "వృత్తి ఆధారిత తెలంగాణ" అనే నినాదాన్ని వినిపించింది. గోల్లలు, కుర్మీలు, మత్స్యకారులు, చేనేతకారులు, వడ్డెలు, కుమ్మరి చేసే కూలీలు %–% వీరందరి జీవితాలను బలోపేతం చేస్తామని చెప్పింది. ప్రతి వృత్తికి ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఆ బోర్డులు ఏర్పడినా, వాటికి నిధులు కేటాయించకపోవడంతో అవి చల్లని కాగితాలే అయ్యాయి. వృత్తి కులాల వృత్తులు యంత్రాల దెబ్బకు నిలబడలేకపోయాయి. కమ్మరి పనిని వెల్డింగ్ షాపులు దాటేశాయి, మట్టి కుండలను ప్లాస్టిక్ పాత్రలు భర్తీ చేశాయి, చేనేత రంగాన్ని యంత్ర చీరలు నాశనం చేశాయి. గ్రామీణ మార్కెట్ లేకుండా, ప్రభుత్వ రక్షణ లేకుండా, వృత్తులు ఒక్కొక్కటిగా కూలిపోయాయి.

ఇకతెలంగాణ యువత విషయానికి వస్తే, రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని, తమ భవిష్యత్తు ప్రకాశవంతమవుతుందని అనుకున్నారు. కానీ పది సంవత్సరాల తరువాత కూడా నిరుద్యోగుల కన్నీళ్లు ఆగలేదు. ప్రతీ ఏటా %స్త్రం% పీఎస్సీ పరీక్షలు వాయిదా పడడం, నియామకాలు ఆలస్యం కావడం, కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులరైజ్ కాకపోవడం, ప్రభుత్వ రంగ సంస్థలు మూసివేయబడటం – ఇవన్నీ యువతలో తీవ్ర నిరాశను కలిగించాయి. నిరుద్యోగ భృతి ఇచ్చినా అది తాత్కాలిక ఉపశమనం మాత్రమే, స్థిరమైన ఉపాధి కాదు. రాష్ట్రం ఆవిర్భావం ఒక ఆత్మగౌరవ పోరాటం అయినా, దాని ఫలితాలు నిరుద్యోగుల కళ్లలో కనిపించలేదు. తెలంగాణ వస్తే సమానత్వం వస్తుందని అనుకున్న బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, ఎంబీసీలు, మైనారిటీలు కూడా చివరికి తాము పక్కకు నెట్టబడ్డామని భావించారు. బీసీల జనాభా రాష్ట్రంలో సగానికి పైగా ఉన్నా, మంత్రివర్గంలో వారి వాటా తక్కువగానే ఉంది. దళితులకు ఇచ్చిన "ముఖ్యమంత్రి పదవి" హామీ మాటల్లోనే మిగిలిపోయింది. ఎస్టీలు తమ భూహక్కుల కోసం ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారు. మైనారిటీ వర్గాలకు రాజకీయ పునరుజ్జీవనం జరగలేదు. తెలంగాణ వస్తే "ప్రజల పాలన" వస్తుందని అనుకున్న వారు "కొద్ది మంది పాలన"గా మారిపోతుందని ఊహించలేదు.

వృత్తి కులాల పతనానికి ప్రధాన కారణం ప్రభుత్వం, మార్కెట్, సమాజం అనే మూడు వ్యవస్థల నిర్లక్ష్యం. ప్రభుత్వం వృత్తుల పునరుజ్జీవనానికి నిధులు ఇవ్వలేదు. మార్కెట్ పెద్ద కంపెనీలకు ప్రాధాన్యత ఇచ్చింది. సమాజం చేతివృత్తులను తక్కువగా చూసింది. పాతతరం కూలీలు తమ వృత్తిని కొనసాగించలేక అప్పుల్లో కూరుకుపోయారు. కొత్తతరం యువత ఆ వృత్తుల్లో ఆసక్తి కోల్పోయి నగరాల వైపు వలస వెళ్ళారు. తెలంగాణ యొక్క అసలు సాంస్కృతిక ఆధారం అయిన ఈ వృత్తులు ఇప్పుడు కేవలం జ్ఞాపకాలుగా మిగిలాయి. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఆర్థిక అసమానతలు మరింత పెరిగాయి. పెద్ద కాంట్రాక్టర్లకు, కార్పొరేట్ కంపెనీలకు, రాజకీయంగా బలమైన వర్గాలకు మాత్రమే లాభాలు కేంద్రీకృతమయ్యాయి. వృత్తి కులాలు తమ జీవనాధారం కోల్పోయి రోజువారీ కూలీలుగా మారాయి. చేతివృత్తుల విలువ తగ్గిపోవడం తెలంగాణ సమాజం ఎదుర్కొంటున్న గంభీరమైన సాంస్కృతిక సంక్షోభం. తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాల గౌరవం గురించి చాలామంది మాట్లాడినా, వాటిని మోయిన చేతులు ఆ వృత్తి కులాలే ,ఇప్పుడు గుర్తింపు లేకుండా పోయాయి.

సుమారు 12 సంవత్సరాల తెలంగాణ పాలనలో ప్రజలు అనుభవించిన ఒక నిజం,తెలంగాణ వస్తే అందరికీ సమానత్వం రాదు, తెలంగాణ వస్తే అందరికీ న్యాయం జరగదు, అది కేవలం అవకాశాలు పొందిన కొద్దిమందికే ప్రయోజనం కలిగిస్తుందని తెలుసుకున్నారు. తెలంగాణ ప్రజాస్వామ్య రాష్ట్రంగా ఏర్పడినా, సామాజిక ప్రజాస్వామ్యం ఇంకా దూరంలోనే ఉంది. ప్రతి వర్గానికి, ప్రతి వృత్తికి, ప్రతి కులానికి సమాన అవకాశం దొరికే విధంగా పాలన జరగలేదు. ప్రభుత్వాలు పథకాలు ప్రకటించాయి – బీసీ కార్పొరేషన్లు, బీసీ బంధు ,దళితబంధు, చెరువుల పునరుద్ధరణ, మిషన్ భగీరథ – కానీ వీటిలో వృత్తి కులాల భాగస్వామ్యం ఎక్కడ? దళితబంధులో కూడా దళితులు తమ వృత్తిని కొనసాగించే స్థితి రాలేదు. "స్వయం ఉపాధి" అనే పదం పుస్తకాలలో మాత్రమే ఉంది. మట్టి కుండలు చేసే కుటుంబాలు నగరాలకు వలస వెళ్ళి బస్తీల్లో కూలీలుగా మారాయి. చేనేత కార్మికులు పాత యంత్రాల పతనం కారణంగా వృత్తిని వదిలేశారు. వడ్డెలు, మత్స్యకారులు, గొల్ల కాపరులు ప్రభుత్వ గుర్తింపుల కోసం ఇబ్బంది పడుతున్నారు. తెలంగాణ అనే రాష్ట్రం వచ్చినా,తెలంగాణ సమాజపు మూలం అయిన వృత్తులు మాత్రం కూలిపోయాయి.

మరోవైపు తెలంగాణ యువతలో నిరాశ దారుణ స్థాయికి చేరింది. ఉద్యమ సమయంలో "ప్రతీ ఇంటి కుర్రాడికి ఉద్యోగం" అన్న నినాదం ఇప్పుడు వ్యంగ్యంగా వినిపిస్తోంది. నిరుద్యోగ భృతి ఇస్తామన్న ప్రభుత్వాలు నా అతిలేదు నా గతి లేదు. అది సమస్య పరిష్కారం కాదు. తెలంగాణ యువత ప్రతిభతో ఉన్నా, అవకాశాలు లభించలేదు. పెద్ద పెద్ద ప్రాజెక్టుల్లో స్థానిక యువతకు ప్రాధాన్యం ఇవ్వలేదు. అంతేకాదు, పాత నియామకాలు ఆలస్యం కావడం వల్ల చాలామంది తమ జీవిత దిశనే కోల్పోయారు.

సమాజంలో ఉన్న అసమానతలు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తగ్గాలి కానీ మరింత పెరిగాయి. కొద్ది మంది ధనికుల చేతుల్లో సంపద కేంద్రీకృతమవగా, పేదలు మరింత పేదలయ్యారు. వృత్తి కులాలు, బీసీలు, మైనారిటీలు ,వీరందరికీ పాలనలో, నిర్ణయాలలో భాగస్వామ్యం ఇవ్వలేదు. తెలంగాణ సమానత్వం అనే కల సగం దారిలోనే ఆగిపోయింది. ఇది తెలంగాణ సమాజానికి ఒక అద్దం చూపించే వాస్తవం – రాష్ట్రం ఏర్పడడం ఒక భౌగోళిక మార్పు మాత్రమే, కానీ సమాజం మారాలంటే పాలనా విలువలు మారాలి. కులం, వృత్తి, సంప్రదాయాల గౌరవం తిరిగి రావాలంటే ప్రభుత్వం, సమాజం కలిసి కృషి చేయాలి. తెలంగాణ సాంస్కృతిక స్వరూపం వృత్తి కులాల ఆధారంగానే నిలబడుతుంది. ఆ వృత్తులు చనిపోతేతెలంగాణ ఆత్మ చనిపోయినట్టే. ఈ పరిస్థితిలో తెలంగాణ ప్రభుత్వాలు చేయాల్సిన పని – వృత్తి ఆధారిత ఆర్థిక విధానం రూపొందించడం. ప్రతి వృత్తికి ప్రత్యేక మార్కెటింగ్ సపోర్ట్, ఆర్థిక సహాయం, స్కిల్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. వృత్తులను గౌరవించే అవగాహన సమాజంలో పెంపొందించాలి. బీసీ, ఎంబీసీ వర్గాలకు పరిశ్రమల ప్రోత్సాహం ఇవ్వాలి. హ్యాండ్‌క్రాఫ్ట్ ఉత్పత్తులకు ప్రభుత్వ ఆర్డర్లు ఇవ్వాలి. యువతను తమ వృత్తుల్లో తిరిగి నూతన సాంకేతికతతో శిక్షణ ఇవ్వాలి. అదేతెలంగాణ పునర్నిర్మాణానికి మూలం అవుతుంది.

ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు,ఇది సామాజిక న్యాయం, గౌరవం, గుర్తింపు సమస్య. తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని సాధించినప్పటికీ, తమ వృత్తులను, తమ గౌరవాన్ని, తమ ఆత్మను కాపాడుకోవడంలో వెనుకబడ్డారు. తెలంగాణ కలను సాకారం చేయాలంటే సమాజాన్ని నిలబెట్టిన వృత్తి కులాలను తిరిగి బలోపేతం చేయాలి. వారి కళ్లలో వెలుగు పుడితేనే తెలంగాణ నిజంగా సజీవ రాష్ట్రం అవుతుంది.

రాష్ట్రం రావడం ఒక దశ, రాష్ట్రం అందరికీ న్యాయం చేయడం మరొక దశ.తెలంగాణ మొదటి దశ పూర్తి చేసింది కానీ రెండో దశలో ఇంకా దూరం నడవాలి. ప్రతి వృత్తికీ గౌరవం, ప్రతి కూలీకి గౌరవం, ప్రతి నిరుద్యోగికి అవకాశం, ప్రతి వర్గానికి వాటా – ఇవి రాకపోతే తెలంగాణకలలు వాస్తవం కావు. రాష్ట్రం వస్తే ప్రజల కన్నీళ్లు తుడుస్తాయని అనుకున్నాం, కానీ ఇంకా చాలా కళ్లలో కన్నీళ్లు ఉన్నాయి. తెలంగాణ వస్తే నిరుద్యోగుల జీవితాలు బాగుపడతాయని అనుకున్నాం, కానీ ఇంకా చాలా చేతుల్లో పనిలేదు.తెలంగాణ వస్తే వృత్తి కులాలు తిరిగి బతుకుతాయని అనుకున్నాం, కానీ అవి కూలిపోయాయి.

ఇప్పుడు ఈ ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన సమయం వచ్చింది, తెలంగాణ వస్తే అందరికీ సూర్యోదయం జరిగిందా? లేక కొందరికే వెలుగు, మిగతావారికి చీకటి వచ్చిందా? తెలంగాణ సమాజం ఈ ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. కలను కాపాడుకోవాలంటే వృత్తులను కాపాడాలి. తెలంగాణ ప్రజల గౌరవం, తెలంగాణ చేతివృత్తులలోనే ఉంది.తెలంగాణ బతకాలి అంటే వృత్తి కులాలు బతకాలి.తెలంగాణ నిజమైన రాష్ట్రంగా నిలబడాలంటే అందరికీ వాటా రావాలి, అందరికీ గౌరవం రావాలి, అందరికీ న్యాయం జరగాలి. అదే తెలంగాణ యొక్క ఆత్మ..

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవులలో బీసీలకు 50 శాతం ఇవ్వాలి

**- టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి విజ్ఞప్తి చేసిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01:** త్వరలో నియామకం చేపట్టబోయే కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవులలో బీసీలకు 50 శాతం ఇవ్వాలని కోరుతూ శనివారం రోజున టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో జెండాలు మోసేది జిందాబాద్ లు కొట్టేది బ్యానర్లు కట్టేది మొత్తం బీసీ కులాలకు చెందిన వారేనని కానీ పదవులు అనుభవించేది మాత్రం వేరే సామాజిక వర్గానికి చెందిన వారని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా అధికారంలో ఉన్న లేకున్నా ఏ పదవి ఆశించకుండా పార్టీలోనే కష్టకాలంలో ఉన్నటువంటి బీసీలకే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులు ఇవ్వాలని కోరారు.



తెలంగాణ రాష్ట్రంలో 42% బీసీ రిజర్వేషన్ల అమలుకై లంగర్ హౌస్ లోని బాపు ఘాట్లో బీసీ కమిషన్ అధ్వర్యంలో జరిగిన ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల శ్రీనివాస్, కనకాల శ్యామ్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01:**

# ప్రభుత్వ రెంటల్ వాహన డ్రైవర్ల బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

**- లేని పక్షంలో వాహనాలను నిలిపివేసి ఆందోళనకు దిగుతాం**

**- ధర్నా నిర్వహించిన ప్రభుత్వ రెంటల్ డ్రైవర్లు, తీవ్ర స్థాయిలో ఆందోళన**



**వెలుతురు, హైదరాబాద్ నవంబర్ 01 :**

హైదరాబాద్‌లోని కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ తర ఫున సేవలందిస్తున్న ప్రభుత్వ రెంట ల్ వాహన డ్రైవర్లు గత 10 నెలలు గా బకాయిలు చెల్లించకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వాహన డ్రైవర్లు కమర్షియల్ టాక్సెస్ డిపార్ట్మెంట్ హెడ్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. మేము దినసరి ఖర్చులు, పిల్లల స్కూల్ ఫీజులు, కుటుంబ అవస రాలు కూడా తీర్చలేని పరిస్థితిలో సతమతమవు తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. "మానవతా దృక్పథంతో ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేసి మా కుటుంబాలను కాపాడాలి అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని కొనసా గిస్తే మేము సేవలు నిలిపివేయడం తప్ప వేరే మార్గం లేదు," అని అన్నారు. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని వాహన డ్రైవర్ల సమస్యను పరిష్క రించాలని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలని వాహన డ్రైవ ర్లు డిమాండ్ చేశారు. ప్రభు త్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తం గా అన్ని డిపార్ట్మెంట్ల రెంటల్ వాహ నాలను నిలిపివేసి ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.

# ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు నవంబర్ 5వ తేదీ నుండి ప్రారంభం

**- బుగ్గ రామలింగేశ్వరస్వామి జాతర ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**మంచాల వెలుతురు నవంబర్ 1:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామం పరిధిలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరిగే జాతర ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈ సందర్భంగా బుగ్గరామ లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బుగ్గ రామ లింగేశ్వరస్వామి జాతర ఉత్సవాలు ఈనెల నవంబర్ 5 తేదీ కార్తీక పౌర్ణమి రోజు నుండి ప్రారంభమై 20వ తేదీ అమావాస్య వరకు జాతర ఉత్సవాలు జరుగుతాయి అని అన్నారు బుగ్గ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల ప్రారంభం కార్తీక పౌర్ణమి రోజు ప్రియతమ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని జాతర ఉత్సవాలకు రావాలని గ్రామస్తులు దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి దేవాలయ కమిటీ సభ్యులు అనంగల్ల యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరే సికిందర్ రెడ్డి బైరిక రమాకాంత్ రెడ్డి గుడ్డి మల్ల చంద్రయ్య మార సురేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ మా ర లక్ష్మణ్ కంబాలపల్లి బుగ్గరాములు కోరే బాబు పాండాల శ్రీనివా స్,రావుల నాగరాజు భాస్కర్ రైనా ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు

# 3నుంచి మెట్రో వేళల్లో మార్పులు

**హైదరాబాద్,నవంబర్ 1( వెలుతురు):**

ఈ నెల 3 నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేసినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అన్ని టెర్మినల్స్‌లో అన్ని రోజుల్లో ప్రయాణ సదుపాయం ఉంటుందని మెట్రో రైలు యాజమాన్యం తెలిపింది. ప్రస్తుతం అమల్లో ఉన్న మెట్రో రైలు వేళలు గమనిస్తే.. సోమవారం నుంచి శుక్రవారం: ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11.45 వరకు., శనివారం: ఉదయం 6గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు., ఆదివారం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు. సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

# కారు రావాల్నా? బుల్డోజర్ రావాల్నా? - ఎన్ఆర్ఐ బీఆర్ఎస్



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలని లండన్‌లోని ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ యూకే శాఖ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 22 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మూటగట్టుకున్నదని, ఎన్నికల తర్వాత మీ ఇండ్లకు కారు రావాల్నా? బుల్డోజర్ రావాల్నా? జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీని నమ్మి గ్రామాల్లో మోసపోయినట్టుగా, హైదరాబాద్ ప్రజలు మోసపోవద్దని మేము కోరుకుంటున్నామని, ఇచ్చిన వాగ్దానాలు నెరవేరాలంటే ప్రశ్నించే బీఆర్ఎస్ పార్టీకి ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పతనం జూబ్లీహిల్స్ నుండే మొదలైందని, హైడ్రా తో హైదరాబాద్ బ్రాండ్ ని నాశనం చేశారని, సామాన్య పేద ప్రజలకు ఇల్లు లేకుండా రోడ్డున పడేశారని, ప్రజలంతా ఓటు ద్వారా కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని, ఇచ్చిన గ్యారెంటీలు హామీలు అమలు జరగాలన్నా ప్రశ్నించే గొంతుకు బలం చేకూరాలన్న, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలే కుటుంబసభ్యులుగా భావించిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సునీత కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరాడు. ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ యూకే మైనారిటీ నాయకుడు అబ్దుల్ జాఫర్ మాట్లాడుతూ కెసిఆర్ గారి నాయకత్వంలోనే ముస్లిం మైనారిటీలకు న్యాయం జరిగిందని, ఎన్నో ప్రత్యేక పథకాల ద్వారా పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీల అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా రాజకీయంగా కూడా సముచిత స్థానం కలిపించి గౌరవించిన సంగతి జూబ్లీహిల్స్ లో మైనారిటీ కుటుంబ సభ్యులు మరిచి పోవద్దని, కాబట్టి రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మాగంటి సునీత కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించి కెసిఆర్ కి కృతజ్ఞత చెప్పుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎప్పటికైనా మైనారిటీల అభివృద్ధి కెసిఆర్ తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ యూకే ఉపాధ్యక్షులు హరి నవాపేట్, సత్యమూర్తి చిలుముల, రవి కుమార్ రేటినేని, అడ్వైజరీ బోర్డు వైస్ చైర్మన్ గణేష్ కుప్పాల, కార్యదర్శులు మల్లారెడ్డి, సురేష్ గోపతి, అబ్దుల్ జాఫర్, ఐటీ, మీడియా కార్యదర్శి పీఆర్ రవి ప్రదీప్ పులుసు, సంయుక్త కార్యదర్శులు నవీన్ మాదిరెడ్డి, ప్రశాంత్ రావు కటికనేని, రామకృష్ణ కలకుంట్ల, యూత్ వింగ్ కార్యదర్శి ప్రశాంత్ మామిడాల, సోషల్ మీడియా కన్వీనర్ అండ్ మెంబర్ షిప్ కోఆర్డినేటర్ అంజన్ రావు, ఈవెంట్స్ ఇన్‌చార్జ్ తరుణ్ లునావత్, సభ్యులు షేక్ ఇమాం గౌస్, హరి కృష్ణ మామిళ్ళ, మొహ్మద్ అబ్దుల్ ఖుదూస్, దయాల వసంత్ కుమార్ , మహేందర్



పడిగెల, శ్యామ్ రెడ్డి సరికొండ, నాగరాజు, అజయ్ రావు, హర్షవర్ధన్ రెడ్డి, సంతోష్, సాయి కిరణ్, హనీఫ్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణ తోనే బీసీ రిజర్వేషన్ల సమస్య కు పరిష్కారం

**మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం**




**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01:** బీసీలకు రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం కల్పించాలంటే లోక్ సభ, రాజ్యసభ ల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో పటిష్టంగా పాస్ చేసి రాష్ట్రపతి గారితో ఆమోదింపజేయాలని పార్లమెంట్ ద్వారా చేసిన చట్టాన్ని కోర్టులు ఏమిచెయ్యలేవని, అగ్రకుల పేదలకు ఇచ్చిన %జుబౌ% రిజర్వేషన్లు 9వ షెడ్యూల్లో ఏమి పెట్టలేదు అని స్పష్టం చేశారు,రాజ్యాంగ సవరణ మాత్రమే బీసీ రిజర్వేషన్లకు శ్రీరామ రక్ష అని పేర్కొన్నారు, ఒకవేళ రాజ్యాంగం లోని 9 షెడ్యూల్ లో పెట్టిన కోర్ట్ లు సమీక్ష చేస్తాం అని అనేక సందర్భాలలో వెల్లడించాయి, అంటే బీసీల రిజర్వేషన్లకు 9 వ షెడ్యూల్ కూడా రక్షణ ఇవ్వలేదు అనే విషయాన్ని తెలియజేస్తున్నది, కావున బీసీలకు రాజ్యాంగ సవరనే శరణ్యం అనే విషయం స్పష్టం అవుతుంది, పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అన్ని పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, బీసీలకు మద్దతు ఇవ్వని పార్టీలను వచ్చే సార్వత్రిక ఎన్నికలలో బీసీలు తగిన బుద్ధి చెపుతారు అని హెచ్చరించారు, రాహుల్ గాంధీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని దేశవ్యాప్తంగా అనేక సభల్లో మాట్లాడం హర్షణీయం అని పేర్కొన్నారు, బీసీల రిజర్వేషన్ల బిల్లు ను పార్లమెంట్ లో బీజేపీ పెట్టడానికి సుముఖంగా లేదు, కావున బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పై బీసీలకు నమ్మకం లేదు కాబట్టి కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకొని ప్రయివేటు బిల్లును పార్లమెంటులో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు, రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ప్రతి పక్ష నేతగా బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ప్రైవేటు బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టడానికి రాహుల్ గాంధీ దగ్గరికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర నుంచి అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకు వెళ్ళాలని మేకపోతుల నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్రీహరి గౌడ్ రాష్ట్ర



ఉపాధ్యక్షులు, దుగ్గని శ్యామల ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరగాని భిక్షపతి గౌడ్ రాష్ట్ర కార్యదర్శి, కాడబోయిన మల్లేష్ యాదవ్, బీసీమహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పులియగారి సరితా అంబాదాస్ ముదిరాజ్, తెలంగాణ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, గౌని రాజేష్ కుమార్, తుమ్మేటి శ్రీనివాస్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మొదలగువారు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాలు, ఆర్డినెన్సులను గవర్నర్లు ఆమోదం తెలపకపోవడం దురదృష్టకరం

**- జస్టిస్ సుదర్శన్ రెడ్డి**

**- గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు**

**- జస్టిస్ చంద్ర కుమార్**






**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. సదస్సులో జస్టిస్ సుదర్శన్ రెడ్డి, జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ మురళీ మనోహర్, టి.జె.ఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం. కోదండరాం తదితరులు పాల్గొని ప్రసంగించారు. ప్రొఫెసర్ మురళీ మనోహర్ మాట్లాడుతూ, బీజేపీ మొదటి నుంచీ కుల గణనకు వ్యతిరేకమని, రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ప్రారంభించడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్యాస్ట్ సెన్సస్ సర్వే వివరాలను ప్రజల ముందు ఉంచాలని కోరారు. బీసీలు ఐక్యంగా పోరాడి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించాలన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, సామాజిక తెలంగాణ నిర్మాణంలో బీసీ రిజర్వేషన్లు కీలక అడుగు అని అన్నారు. ప్రజలకు కావలసింది ఉచిత పథకాలు కాదు – సమానత్వం, ఆత్మగౌరవం అన్నారు. రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాలు, ఆర్డినెన్సులను గవర్నర్లు ఆమోదం తెలపకపోవడం దురదృష్టకరమన్నారు. రిజర్వేషన్లు 50% దాటొద్దు అనేది సుప్రీం కోర్టు తీర్పు కాదని, 1931 బీసీ సెన్సస్, 1961 సెన్సస్, 1979 మండల కమిషన్ రిపోర్టులను పరిగణనలోకి తీసుకొని అప్పటి పరిస్థితుల్లో కోర్టు ఆ అభిప్రాయం వ్యక్తం చేసిందని చెప్పారు. రిజర్వేషన్లు సవరించు కోవచ్చని మండల కమిషన్ రిపోర్టులోనే ఉందన్నారు. రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలనే డిమాండ్‌కు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ, రిజర్వేషన్లకు బీజేపీ మొదటి నుండి వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని, మనుస్మృతి పేరుతో అణగారిన వర్గాలను విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాలకు దూరం చేస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న శాసనసభ చట్టం చేసి పంపితే దాన్ని తిరస్కరించే అధికారం గవర్నర్లకు లేదని, గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా వ్యవహరిస్తూ ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని పేర్కొన్నారు. EWS కింద రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు "50% దాటొద్దు" అన్న సుప్రీం కోర్టు వ్యాఖ్యలు అడ్డు రాలేదా అని ప్రశ్నించారు. ప్రజల్లో ఐక్యత లేకుండా చేసేందుకు బీజేపీ – ఆర్ఎస్సెస్ కుట్రలు చేస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ ఎం. కోదండరాం మాట్లాడుతూ, ప్రజలు సమాజంలో సమానత్వం కోరుకుంటారని, 42% బీసీ రిజర్వేషన్ల కోసం అందరం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. "రిజర్వేషన్లు 50% దాటొద్దు అనేది కోర్టు శిలాశాసనం కాదు," అని స్పష్టం చేశారు. సామాజిక అసమానతలను నిర్మూలించడంలో రిజర్వేషన్లు కీలక సాధనమని, తెలంగాణ జన సమితి పార్టీ ఏర్పడినదే సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం అని పేర్కొన్నారు. పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, ఉన్న రిజర్వేషన్లను కూడా తగ్గించారని విమర్శించారు. రాబోయే నవంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా సదస్సులు, సెమినార్లు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని, డిసెంబర్‌లో హైదరాబాద్‌లో భారీ ర్యాలీ, జనవరిలో ఢిల్లీలో దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామని ప్రకటించారు. సదస్సులో టి.జె.ఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సయ్య ప్రవేశపెట్టిన క్రింది తీర్మానాలను సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది: కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. రాబోయే శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలి. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ ఉద్యమ రీతిలో ఐక్య ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలి. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర పాలకులతో చర్చించాలి. జిల్లా కేంద్రాల్లో రిజర్వేషన్ల అంశంపై సదస్సులు నిర్వహించాలి. డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లో భారీ ర్యాలీ చేపట్టాలి తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు అంబటి శ్రీనివాస్, గోపగాని శంకర్ రావు, పల్లె వినయ్ కుమార్ , నిజ్జన రమేష్, యం.నర్సయ్య, లక్ష్మి, జశ్వంత్ కుమార్,అరుణ్ కుమార్, అంజనేయులు, ఇస్మాయిల్, రాజేంద్ర ప్రసాద్, షేక్ జావిద్,శ్రీనివాస్ ఆకుల,గట్ల రమాశంకర్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కారు షెడ్డుకు పోయింది...

తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. పీజేఆర్ చనిపోతే ఏకగ్రీవానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. ఈ దుష్ట సంస్కృతికి తెర లేపిందే బీఆర్ఎస్ కాదా అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే చనిపోతే ఎన్నికలు తీసుకొచ్చిన కసాయే కెసిఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో సెంటిమెంట్ రాజేయాలని చూస్తోందని అన్నారు. పదేళ్లు బీఆర్ఎస్ వ్యక్తి ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నా సమస్యలు ఎందుకు పరిష్కారం కాలేదో ఆలోచించండని సీఎం రేవంత్ అన్నారు.



తాడు బొంగరం లేని బీజేపీ ఇక్కడ అభివృద్ధి చేస్తామని అంటోందని ఎద్దేవా చేశారు. బోరబండలో అడిగినోళ్లందరికి రేషన్ కార్డులు ఇచ్చామని.. ఆడబిడ్డలకు ఫ్రీ బస్సు ఇస్తే బీఆర్ఎస్ కు కడుపు మండుతోందని.. ఆడబిడ్డలు పైసా లేకున్నా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. 2014లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. ఐదేళ్లు మహిళా మంత్రి లేదని.. తాము అధికారంలోకి రాగానే ఇద్దరు మహిళలను మంత్రులను చేశామని అన్నారు సీఎం రేవంత్. మాగంటి గోపినాథ్ ఎప్పుడైనా అసెంబ్లీలో ప్రజాసమస్యలు ప్రస్తావించారా అని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సమస్యలు పరిష్కారం కావాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించాలని అన్నారు సీఎం రేవంత్. సిఎం వెంట ప్రచారంలో నవీన్ యాదవ్, మంత్రి అజారుద్దీన్ ఉన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక



**దండు మల్కాపురం వెలుతురు నవంబర్ 01:**
చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపూర్ గ్రామానికి చెందిన జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 3 నుండి 5 వరకు వికారాబాద్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు పాల్గొననున్నారు. నల్గొండ లోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలో 14 ఏళ్ల విభాగంలో ఎస్. హారిక, ఎం. తన్మయి శ్రీ, ఏ. జస్వంత్ మరియు 17 ఏళ్ల విభాగంలో యు. శ్రీజ, బి. శ్రీదేవి, యు. మేఘన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. మంజుల, ఫిజికల్ డైరెక్టర్ భావన మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## నకిరేకంటి మొగులయ్య 52వ జన్మదిన వేడుకలు


**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 01**



ముద్దుబిడ్డ నకిరేకల్ కంటెస్టెడ్ బిజెపి అభ్యర్థి యువ నాయకులు నకిరేకంటి మొగులయ్య 52వ జన్మదిన సందర్భంగా రామన్నపేట పట్టణంలో సుభాష్ సెంటర్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రామన్నపేట బిజెపి నాయకులు మరియు నకరేకల్ నియోజకవర్గ నాయకులు ఈ కార్యక్రమంలో రామన్నపేట బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ స్టేట్ కౌన్సిల్ నెంబర్ వనం అంజయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు దావులూరి వెంకటేష్ మండల ప్రధాన కార్యదర్శిలు జంగిలి సత్యనారాయణ బెజ్జంకి శివకుమార్ మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ మండల కార్యదర్శులు గన్నెబోయిన మధు బాత్క నరేష్ రేపాక లింగస్వామి బిజెపి నాయకులు బైరగోని రమేష్ చిన్నపాక స్వామి సింగు శంకర్ రెడ్డి శ్యామల గణేష్ గురజాల నవీన్ రెడ్డి బాత్క సైదులు నకిరికంటి శంకర్ మేకల స్వామి ఏనూతుల సురేష్ సుర్వి శేఖర్ గురుకు సైదులు శేఖర్ స్వామి లింగస్వామి నరేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నిర్మల, నరసింహ కుమారుడు వివాహం

**- పలు రాజకీయ నాయకులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, కార్యకర్తలు**





**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 01**
తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నిర్మల నరసింహ కుమారుడు చి.విక్రమ్ సౌమ్య వివాహ రిసెప్షన్ వేడుక వనస్థలిపురం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చెరుపల్లి సీతారాములు, శ్రీశైలం దేవస్థానం బోర్డు డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సిలివేరు కాశీనాథ్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల లతా నర్సింహారెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి, నల్లగొండ బిసి సంఘం నేత శ్రీ శివరాం రెడ్డి , రామన్నపేట సిఐ వెంకటేశ్వర్ రావు మునుగోడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బదుగు లక్ష్మయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు, నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తా

**- జేపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ జి.మల్లేష్ యాదవ్**



**వెలుతురు, చారకొండ నవంబర్ 01 :**
మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జేపల్లి గ్రామం లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామపంచాయతీ సెక్రటరీ జి. మల్లేష్ యాదవ్ అన్నారు. శనివారం జే పల్లి గ్రామంలో నెలకొన్న వివిధ సమ స్యలపై స్థానికులతో కలిసి పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. సుమారు వారం రోజులపాటు గ్రా మంలోని లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్ల మీదుగా వర్షపు నీరు వెళ్లడం వల్ల, దీంతో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నా యని వివిధ సమస్యలపై గ్రామస్తులు కా ర్యదర్శికి విన్నవించారు. గ్రామపంచా యతీ వ్యాప్తంగా తుఫాను ప్రభావంతో నెలకొన్న వివిధ సమస్యలపై ఉన్నతా ధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ వెలిజా ల వెంకటేష్, జర్న లిస్టు పరుశురాం, నరేందర్, ఇద్దాస్ తది తరులు పాల్గొన్నారు.

## నలంద ఇన్స్టిట్యూషన్స్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహణ

**- ఘనంగా నిర్వహించిన కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ**
**- ప్రతి విద్యార్థి విద్యపై మక్కువతోనే అత్యున్నత స్థానానికి ఎదగాలి: సమ్మి గౌడ్ చిలువేరు**
**- ముఖ్య అతిథిగా హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్**









**కేసముద్రం వెలుతురు నవంబర్ 01:**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ, పారామెడికల్ కాలేజ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే శనివారం ఆర్థి గార్డెన్ లో కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా డోలి సత్యనారాయణరావు మాట్లాడుతూ... డిగ్రీ ప్రధమ విద్యార్థులకు వెల్ కమ్ తెలియజేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు విద్యపై ఏ విధంగా ఇష్టాన్ని ఏర్పరచుకొని అత్యున్నత స్థానాన్ని అధిరోహించడానికి విద్యాపరంగా ఏ విధంగా చదవాలో తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యతోనే తన జీవితంలో ఉన్నత స్థానాన్ని చేరడానికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులందరూ వారు అనుకున్న స్థానాన్ని చేరాలంటే చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకొని ముందడుగు వేయాలని అన్నారు అదేవిధంగా వారి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి మెదులుకోవాలని ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించే విధంగా ముందుకు సాగాలని జీవితంలో ప్రతి విద్యార్థి తన కుటుంబంతో పాటు సమాజ శ్రేయస్సుకు పాటుపడే విధంగా అత్యున్నత స్థానాలను చేరడానికి తన ఉన్నతమైన విద్యా దోహదపడుతుందని అన్నారు చదువు ప్రతి విద్యార్థికి సంపాదనే కాకుండా నిరుపేదల కు అండగా నిలబడే విధంగా మీ చదువులు ఉపయోగపడాలని అన్నారు. మీరు చదువుతున్నటువంటి నలంద డిగ్రీ పారామెడికల్ కాలేజీలకి ఇంకా అత్యున్నతమైన గుర్తింపును తెచ్చే విధంగా మంచి ర్యాంకులు సాధించి మీ తల్లిదండ్రులకు,మీ కరస్పాండెంట్ కి,మీ ఉపాధ్యాయులకు, మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం వచ్చిన అతిథులను శాలువాలతో సత్కరించి వారి అమూల్యమైన మాటలను విద్యార్థులకు అందజేసినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డోలి సాధన సత్యనారాయణ, వై కృష్ణ ప్రసాద్, గర్ల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాధనందం, బుర్ర గోవర్ధన్,తెలంగాణ ఉద్యమకారులు చాగంటి కిషన్, రచయిత, ఉపాధ్యాయులు మల్లేశం,కళాశాల యాజమాన్యం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నవంబర్ 28 న సూర్యాపేటలో జరిగే కల్లుగీత కార్మికుల రణభేరికి వేలాదిగా తరలిరండి

**- యం.వి.రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు.**
**- నవంబర్ 10వ తేదీన జనగామలో జరిగే జిల్లా మహాసభలు జయప్రదం చేయండి.**
**- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్ర ఉప్పలయ్య, బాల్నె వెంకట మల్లయ్య**



**జనగాం వెలుతురు నవంబర్ 01:**
కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలు పోరాటాల పురిటి గడ్డ సూర్యాపేట పట్టణంలో నవంబర్ 28, 29, 30 తేదీలలో నిర్వహిస్తున్నాము. ఈ సందర్భంగా 28వ తేదీన జరిగే భారీ ప్రదర్శన, గొప్ప బహిరంగ సభ కు రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యం.వి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం రోజున జనగామ జిల్లా కమిటీ సమావేశం గాయత్రి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం అన్నారు. ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించారు. సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్స్గ్రేషియా లాంటి హక్కులు సాధించుకున్నాము. తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లు గీత వృత్తి గురించి రాష్ట్ర ప్రభుత్వానికి పట్టింపే లేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేదు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉంది. అందుకు తగిన ప్రణాళిక రూపొందించడం కోసం 3 రోజులపాటు జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. జనగామ జిల్లా కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య మాట్లాడు జిల్లా మహాసభలు ఈనెల 10వ తేదీన జనగామలో నిర్వహిస్తున్నామని జిల్లాలోని గీత సంఘం నాయకులు, కార్యకర్తలు రావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో బండ పెళ్లి శంకరయ్య, శ్రీనివాస్, మహేందర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో బీజేపీ నల్ల బ్యాడ్జీల నిరసన

**రేవంత్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం చేసిన బీజేపీ శ్రేణులు...**





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 01:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. దేశ సైనిక బలగాలపై అవమానకర వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశాన్ని కాపాడే భారత సైనిక దళాలపై అవమానకర వ్యాఖ్యలు చేయడం దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసింది. ఇలాంటి వ్యాఖ్యలు రాజకీయ అహంకారానికి నిదర్శనం. దేశ సైనికులను అనుమానించడం, విమర్శించడం ఎవరైనా నాయకుడికి తగదని మండిపడ్డారు. అలాగే, ఇంతకుముందు కారు పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కూడా ఇదే అహంకార ధోరణితో ప్రవర్తించగా, తెలంగాణ ప్రజలు ఎన్నికల్లో అతనికి తగిన బుద్ధి చెప్పారు. రేవంత్ కూడా అదే మార్గంలో నడుస్తున్నారు. సైనిక దళాలను అవమానపరిచినందుకు రేవంత్ రెడ్డి వెంటనే ప్రజల ముందుకు వచ్చి క్షమాపణ చెప్పాలి. లేకుంటే తెలంగాణ ప్రజలు తీర్పు తప్పదని హెచ్చరించారు. ఈ నిరసనలో బీజేపీ నాయకులు 'సీఎం డౌన్ డౌన్', 'సైనిక దళాల గౌరవాన్ని కాపాడండి' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబత్ జగన్, జిల్లా ఉపాధ్యక్షులు గొల్ల భాస్కర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎర్పుల అశోక్, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్, వివిధ మండల అధ్యక్షులు బంటు విశ్వనాథ్, మల్లేష్, నాయకులు అరుణ్ కుమార్, సోమ అనిల్, నీలేష్, పాలికర్ సంతోష్, అప్పం రమేష్, అశోక్ పాటిల్, అప్పం శ్రవణ్, చందు, సందీప్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్





**అమీన్ పూర్ వెలుతురు నవంబర్ 01:**
అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వారాహి బ్యాంకెట్ హాల్ లో తులసి రెడ్డి గంటస్వామి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్.

## ఏ వన్ స్పోర్ట్స్ క్లబ్ ను ప్రారంభించిన గూడెం మహిపాల్ రెడ్డి, నందారం నరసింహ గౌడ్





**పటాన్చెరువు వెలుతురు నవంబర్ 01:**
పటాన్చెరువు నియోజకవర్గంలోని ఏ వన్ స్పోర్ట్స్ క్లబ్ ను ప్రారంభించిన పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అలాగే అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ వన్ స్పోర్ట్స్ క్లబ్ బృందం పాల్గొనడం జరిగింది.

## ఉర్దూ జర్నలిస్టులకు అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలి

**- జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓకు వినతిపత్రం అందజేసిన TUWJU యూనియన్ ప్రతినిధులు...**







**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 01:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నుండి తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (TUWJU) నాయకులు శనివారం జిల్లా కలెక్టర్, డిపిఆర్ఓలను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ విలేకరులకు మండలస్థాయిలో అక్రిడేషన్ ఇవ్వాలని, అలాగే జిల్లా అక్రిడేషన్ కమిటీలో ఉర్దూ యూనియన్ నాయకులకు ప్రతినిధిత్వం కల్పించాలని కోరారు. ఉర్దూ విలేకరుల న్యాయపోరాటాన్ని గుర్తిస్తూ తెలంగాణ హైకోర్టు కూడా ఉర్దూ జర్నలిస్టుల యూనియన్లను రాష్ట్ర, జిల్లా స్థాయిలలో గుర్తించాల్సిందిగా తీర్పు ఇచ్చిందని, ఆ తీర్పును ప్రభుత్వం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో చర్చించి కమిటీ ప్రక్రియలో చేర్పు చర్యలు త్వరలో చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో TUWJU రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆయూబ్, జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ కరీం, ఉపాధ్యక్షుడు మహ్మద్ గౌసుద్దీన్ నిజామీ, జహీరాబాద్ ఉర్దూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సయ్యద్ జమీరుద్దీన్, నాయకులు వసీం గౌరీ, మహ్మద్ అల్లావుద్దీన్, ఫయాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎస్ రంజోల్ విద్యార్థులకు యూనిఫాం, ఐడీ కార్డుల పంపిణీ

**- పేద విద్యార్థుల సహాయార్థం యువకాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్‌కుమార్ గౌడ్ సేవా కార్యక్రమం...**



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 01:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని రంజోల్ ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు యూనిఫాంలు, ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువకాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్‌కుమార్ గౌడ్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు యూనిఫాంలు , ఐడీ కార్డులు పంపిణీ చేశారు. పాఠశాలలో క్రమశిక్షణ, సమానత్వం నెలకొల్పడంలో భాగంగా పేద, అవసరమైన విద్యార్థులకు ఈ సహాయం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి జహీరాబాద్ రూరల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం.కాశీనాథ్ ప్రత్యేక అతిథిగా హాజరై విద్యార్థులు క్రమశిక్షణతో, బాధ్యతతో చదువుకోవాలని సూచించారు. గజెట్టెడ్ హెడ్‌మాస్టర్ నానుసింగ్ రాథోడ్ అతిథులను ఆహ్వానించి, విద్యార్థుల పట్ల నరేష్‌కుమార్ గౌడ్ చూపిన ఉదారతకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని అతిథులను సన్మానించారు.

# ఛలో హైదరాబాద్ దళితుల ఆత్మ గౌరవ మహాప్రదర్శన



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 01:**
సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ ఈరోజు నిర్వహించేందుకు తలపెట్టిన దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన ర్యాలీని విజయవంతం చేయాలని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఈ మహా ప్రదర్శన ర్యాలీకి అబ్రహం మాదిగ సమన్వయంలో... ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో ప్రజలు, నాయకులు తరలివెళ్లారు. అనంతరం అబ్రహం మాదిగ ఎంఎస్పి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జస్టిస్ గవాయి పై దాడి జరిగి ఇన్నాళ్లైనా ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడైందుననే ఇంతటి నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని అన్నారు. నిందుతుడైన రాకేష్ కిషోర్ చట్టపరమైన చర్యలు తీసుకునే అంతవరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమం కొనసాగుతుందని అన్నారు. జైరాజ్ మాదిగ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు, పద్మారావు ఎంఎస్పి జిల్లా సహాయ కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మైకల్ మాదిగ, నిర్మల్ మాదిగ, టీంకు మాదిగలు, శరణప్ప, సంగమేష్, నాగరాజ్, రవి, లాజర్, రాజశేఖర్, మనోజ్, ప్రశాంత్, పవన్, సునీల్, చంటి, రాజు, ధనరాజ్, దయానంద్, ప్రశాంత్ కుమార్, నవదీప్, అశ్విన్, ప్రేమ్, కుమార్, నాని, నగేష్, తరుణ్, జీవన్, రాజు, దిలీప్, లాజర్, సునీల్, జనార్ధన్, ప్రవీణ్, వరాల్, ప్రసన్న, నవీన్, ఇజ్రాయెల్, రాజు, జాన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బీబీ పాటిల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 01 :**
మెదక్ జిల్లా :– నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ కు నారాయణఖేడ్ నియోజకవర్గ బిజెపి నాయకులు శనివారం ఆయన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విఠల్.. సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ.. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. నారాయణఖేడ్ ప్రాంత బిజెపి నాయకులు దశరథ్.. కాశీరాం.. తదితరులు మాజీ ఎంపీ బీబీ పాటిల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

# ఘనంగా బీజేపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ బీబీ పటేల్ జన్మదిన వేడుకలు



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 01:** హైదరాబాద్ బంజారాహిల్స్‌లో నవంబర్ 1వ తేదీ అర్ధరాత్రి భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన నివాసం మరియు కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై పూలదండలు, కేక్ కటింగ్, పటాకుల ప్రదర్శనతో జన్మదినాన్ని ఆనందోత్సవంగా మార్చారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాల నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చి బీబీ పటేల్ ని అభినందించారు. వేడుక స్థలమంతా పూలతో, పార్టీ జెండాలతో అలంకరించబడగా, ‘బీబీ పటేల్ జీ అజాద్ హెూ’ నినాదాలతో ప్రాంగణం మార్మోగింది.



వేడుకలో యువ మోర్చా సభ్యులు, మహిళా మోర్చా ప్రతినిధులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటోషూట్‌లో పాల్గొని బీబీ పటేల్ తో కలిసి జ్ఞాపక చిత్రాలు దిగారు. ఈ సందర్భంగా పార్టీ పటిష్టత, ఐక్యతపై నినాదాలు వినిపించాయి. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి బీజేపీ నాయకులు హాజరై బీబీ పటేల్ కి పూలమాలలు వేసి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బీబీ పటేల్ తనపై చూపిన ప్రేమ, గౌరవానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడుతూ – “భారతీయ జనతా పార్టీని ప్రజల మన్ననల పార్టీగా మరింత బలపరచడంలో మనమందరం ఐక్యంగా ముందుకు సాగాలి. కార్యకర్తలే పార్టీ బలం, భవిష్యత్తు” అని అన్నారు.

# నేడు బీసీ జేఏసీ విస్తృత స్థాయి సమావేశం

**- కళింగ భవన్ వేదికగా నేడు బీసీ ఉద్యమ కార్యచరణ ప్రకటించనున్న బిసి జేఏసీ**

**- సకల సంఘాలు, సమస్త బీసీ శ్రేణులు కదిలి రావాలని పిలుపునిచ్చిన జాజుల శ్రీనివాస్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01:**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రధాన డిమాండ్ తో ఏర్పాటైన బీసీ జేఏసీ రేపు నవంబర్ రెండవ తేదీన హైదరాబాదులోని బంజారాహిల్స్ లో కలింగ భవన్ లో బీసీ జేఏసీ విస్తృతస్థాయి సమావేశం జరగనుంది అతి ముఖ్యమైన సమావేశంలో రాష్ట్రంలోని సకల సంఘాలు, సమస్త బీసీ శ్రేణులు పాల్గొని బీసీ జేఏసీ భవిష్యత్ ఉద్యమ కార్యచరణ ప్రకటించనుంది నేడు జరిగే బీసీ జేఏసీ విస్తృత సాయి సమావేశ ఏర్పాట్ల ను బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర బీసీ సంఘాల నేతలతో కలిసి ఈరోజు కలింగభవన్ లో పర్యవేక్షించారు ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేయడానికి గత నెల 12వ తేదీన హైదరాబాదులో బీసీ జేఏసీని ఏర్పాటు చేశామని, బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుతోనే గత నెల 18వ తేదీన రాష్ట్ర బంద్ చారిత్రాత్మకంగా జరిగిందని ఆయన వెల్లడించారు రాష్ట్ర బంద్ తర్వాత భవిష్యత్తులో గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ ఉద్యమ తరహాలోనే పోరాడడానికి సమస్త శ్రేణులను, సామాజిక ఉద్యమ శక్తులను ఏకం చేస్తూ బీసీ జేఏసీ ని మరింత విస్తృత పరిచి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రేపు జరిగే సమావేశం ద్వారా వెల్లడిస్తామని ఆయన తెలిపారు అత్యంత కీలకంగా జరిగే ఈ బీసీ జేఏసీ విస్తృతస్థాయి సమావేశానికి రాష్ట్రంలోని అన్ని బీసీ సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, ఉద్యోగ ఉపాధ్యాయులు, ఆర్టీసీ, సింగరేణి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు, డాక్టర్లు, జర్నలిస్టులు, కవులు, రచయితలు, గాయకులు, సబ్బండ వర్గాలవారు సమావేశం లో పాల్గొనాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు బీసీ జేఏసీ కో ఆర్డినేటర్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందరం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కుర్మా, బీసీ కుల సంఘాల జేఏసీ కో కన్వీనర్ ఉప్పరీ శేఖర్ సగర, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇడిగి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నందగోపాల్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కౌల జగన్నాథం, బిసి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడూరు భాస్కర్ మేరు,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ, ఉదయ్ నేత, అంతోసు బ్రహ్మాచారి, పూసల బ్రహ్మాచారి, లక్ష్మణాచారి, తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీదేవి ఆశీస్సులతో లోక కల్యాణం జరగాలి - ఎమ్మెల్యే మణిక్ రావు



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 01:**
లక్ష్మీ దేవి ఆశీస్సులతో లోక కల్యాణం జరగాలని, అమ్మవారి ఆశీస్సులతో రైతులందరు పడి పంటలతో కళకళలాడలని, వ్యాపార వర్గాలు మంచి వ్యాపారాలు జరిగి లాభాల బాట పట్టాలని జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు ఆకాంక్షించారు. శుక్రవారం నాడు రాత్రి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని జెకే కన్స్ ట్రాక్షన్ అధినేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొమ్మ దేశెట్టి పాటిల్ వ్యక్తిగత కార్యాలయంలో జరిగిన లక్ష్మీపూజ కార్యక్రమనికి స్థానిక శాసనసభ సభ్యులు కొనింటి మణిక్ రావు, ఉమ్మడి మెదక్ డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ లు హాజరయ్యారు. పూజ కార్యక్రమం ప్రముఖ పురోహితులు నరేష్ స్వామి నిర్వహించారు. లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేశెట్టి పాటిల్ మాట్లాడుతూ తన భక్తులను సందర్శించి, వారికి అదృష్టన్ని, ఆశీస్సులను ప్రసాదిస్తుందని భక్తులు నమ్ముతారు. దేవతను స్వాగతించడానికి, భక్తులు తమ ఇళ్లను శుభ్రం చేసి, అలంకరణలు మరియు దీపాలతో అలంకరిస్తారు. దేవత తన సందర్శన సమయంలో ఎంత సంతోషంగా ఉంటుందో, ఆమె కుటుంబానికి ఆరోగ్యం మరియు సంపదను అంతగా ఆశీర్వదిస్తుందని భక్తులు నమ్ముతారు. ఈ ఉత్సవాన్ని అశ్విన మాసంలో అశ్విన పూర్ణిమ రోజున, విజయ దశమి మరియు దుర్గా పూజ తర్వాత వచ్చే పౌర్ణమి రోజు నుంచి నిర్వహిస్తారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బీఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు నర్సింలు యాదవ్ కోహిర్, తట్టు నారాయణ యాదవ్ జహీరాబాద్, నేతకని వెంకటేశం ఝూరసంగం, సంజీవ్ రెడ్డి మొగుడం పల్లి, డి ఆర్ యూ సి మెంబర్ షేక్ ఫరీద్, కోహిర్ మండల నాయకులు సలోమన్ ప్రవీణ్, మండల నాయకులు చిన్నారెడ్డి, మోహన్ కేతవత్, చంద్రశేఖర్ స్వామి, మొహమ్మద్ నవిద్, రవి గోపన్ పల్లి, శ్రీకర్ మడివల్, మొహమ్మద్ హుసేన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ్స్ కార్తిక మాస వనభోజనాల్లో పాల్గొన్న అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్







**అమీన్పూర్ వెలుతురు నవంబర్ 01:**
కార్తిక మాస న భోజన కార్యక్రమంలో భాగంగా గౌడ్స్ అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శనివారం నాడు అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గౌడ్స్ కార్తిక మాస వన భోజన కార్యక్రమం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదేవిధంగా గౌడ్ కమ్యూనిటీ కుటుంబ సభ్యులందరూ ఐక్యమత్యంతో కలిసిమెలిసి ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని ఈ యొక్క కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘం ముఖ్య నాయకులు, గౌడ బంధువులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలి**

**- తడిసిన ధాన్యం ఏ స్థితిలో ఉన్న వెంటనే కొనుగోలు చేయాలి...**

**- కొత్తపల్లి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి..**



కరీంనగర్ వెలుతురు నవంబర్ 01:
అకాల వర్షానికి కొత్తపల్లి మండలంలో పంట నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, తడిసిన ధాన్యం ఏ కండిషన్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి కొత్తపల్లి మండల అధ్యక్షులు కుంట తిరుపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రోజున కొత్తపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులను ఆదుకోవాలని ఆందోళన కార్యక్రమం చేపట్టి, ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కుంట తిరుపతి మాట్లాడుతూ మెంథా తుపాను రైతులకు కన్నీరు మిగిల్చిందని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చేతికి వచ్చిన పంట పూర్తిగా దెబ్బతిందని, అనేక ప్రాంతాల్లో పంట పొలాలు నీటిలో మునిగిపోయాయని, వడ్ల కుప్పలు వరద తాకిడికి కొట్టుకపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఉందన్నారు. ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని తెలిపారు. ఆరుగాలం శ్రమించి కోతకు సిద్ధమైన పంట నీటిపాలైందని, రైతుల కష్టం వృథా అయి,



వారికి కన్నీళ్లను మిగిల్చిందన్నారు. యూరియా, విత్తనాలు దొరకక, రైతు భరోసా ఆలస్యమై, ఇప్పటికే రైతులు ఇబ్బంది పడ్డారని , మళ్లీ ఈ తుఫాను దెబ్బతో రైతుల బాధ వర్ణాతీతంగా మారిందని , వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల కు పంటను తీసుకువచ్చిన అటువైపుగా అధికారులు రాలేని పరిస్థితులు , పంట కొనుగోలు చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పంట కొనుగోలుపై చేస్తున్న అలసత్వం నిర్లక్ష్యం కారణంగా నేడు రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి తలెత్తిందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగం పట్ల వ్యవహరించిన తీరు మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ధ్వజమెత్తారు.. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి తక్షణం చర్యలు చేపట్టాలని, అలాగే తాలూ , తరుగు తేమ పేరిట రైతాంగాన్ని వేధించకుండా , ఇబ్బంది పెట్టకుండా పంట ఏ స్థితిలో ఉన్న కొనుగోలు చేయాలని డిమాండ్ ఆయన డిమాండ్ చేశారు.

## కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా విద్యార్థులకు విద్యను అందిస్తున్న ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాల

**- మా పిల్లలు ఈ పాఠశాలలో చదవడం మా అదృష్టం విద్యార్థుల తల్లిదండ్రులు**




**మంచాల వెలుతురు నవంబర్ 1:**



మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని తెలంగాణ పబ్లిక్ పాఠశాల లో ప్రీ ప్రైమరీ విభాగంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎస్ డి ఎఫ్ మెంబర్ పద్మజ షా మేడం మాట్లాడుతూ నాణ్యమైన విద్య గుణాత్మకమైన విద్య అందించడంలో వసతులు కల్పించడం లో ఉపాధ్యాయుల్ని ఎంపిక చేయడంలో విద్యార్థుల కోసం ఆట వస్తువుల విషయంలో పరిశుభ్రత లాంటి దాంట్లో ఎలాంటి రాజీపడలేదన్నా రు తల్లిదండ్రుల సహకారం అదే స్థా యిలో ఉన్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు ఏ ఎస్ డి ఎం సి, మెంబర్ కంబాలపల్లి భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులను యూనిఫాంలో పాఠశాలకు పంపాలని పుస్తకాలు కొనాలని క్రమశిక్షణతో మెలగాలని పాఠశాలకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందజేయా లని అన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలను అదే స్థాయిలో. ఉంచడం కోసం పూర్తి సహకారం అందజేసి 24 గంటలు అం దుబాటులో ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో మా పిల్లలు వి ద్యాబోధన చేయడం మా అదృష్టం అని అన్నారు ఉపాధ్యాయుల తీరు చాలా బాగుంది ప్రవేట్ పాఠశాల లలో కంటే ఎక్కువ సౌకర్యలు విద్యా ర్థులకు చాలా బాగున్నాయని సంతోషం వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు అన్నారు కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు మోహన్ గౌడ్ ప్రీ ప్రైమరీ ఇంచా ర్జ్ జహీర్ ఏఎస్ డి ఎం సికమిటీ సభ్యులు పారిజాత లాలగారి జంగయ్య నూకం రాజు ముదిరాజ్ చిందం శ్రీశైలం ఉపాధ్యాయులు దివ్య ప్రణ తి ప్రియాంక వైష్ణవి తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ తెలంగాణ చౌక్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...

**- రేవంత్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలి..**

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**



**కరీంనగర్ వెలుతురు నవంబర్ 01:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతదేశ సైనిక శక్తిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు ఆందోళన చేపట్టారు. శనివారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం ఓవర్గం ఓట్ల కోసం మన దేశాన్ని మన సైనికులను ఘోరంగా అవమానించారని ఆయన మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో మైనార్టీలను ప్రసన్నం చేసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగజారి ఇండియన్ ఆర్మీ పై వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. ఆపరేషన్ సింధూర్, ఇండియన్ ఆర్మీ ని అవమానించే రీతిలో మాట్లాడినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గుగ్గిల రమేష్, వసల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బల శ్రీనివాస్, కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్,అనూప్,బండ రమణ రెడ్డి,మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ,మైనార్టీ మోర్చా నాయకులు మహమ్మద్ ముజ్జీబ్,పర్వేజ్, బల్బీర్ యువమోర్చ నాయకులు మునిగంటి కుమార్ , గుండరపు సంపత్ , ఉప్పరపెల్లి శ్రీనివాస్, సింగ్,ఎర్రోళ్ల ప్రదీప్ కుమార్,హరిప్రసాద్, పదం శివరాజ్,బండారు గాయత్రి,కొత్తపల్లి మండల అధ్యక్షుడు కుంట తిరుపతి,ఆనంద్,ప్రశాంత్,కొత్తపల్లి పట్టణ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్,చాడ ఆనంద్,అనుముల సంపత్,ప్రవీణ్, సాయి,కొడిత్యాల సురేష్, మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

చర్చించారు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులెట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మోద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

**హైదరాబాద్,నవంబరు1( వెలుతురు)..**



ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని శనివారం రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# పోలీసుల సేవలు నిరుపమానం

**- మీ వల్లే ప్రజలు ప్రశాంత జీవితం గడుపుతున్నారు.**
**- ఎంఈఐఎల్ డైరెక్టర్ సుధారెడ్డి**
**- పోలీసులకు అండగా ఎంఈఐఎల్**
**- అమెరికన్ కాన్సులేట్ భద్రతా సిబ్బందికి వసతి ఏర్పాటు**
**- సహకారం కోరిన పోలీస్ శాఖ ముందుకొచ్చిన ఎంఈఐఎల్ యాజమాన్యం**
**- భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎంఈఐఎల్ డైరెక్టర్ సుధారెడ్డి**



**హైదరాబాద్, నవంబర్ 01:**

పోలీసుల సేవలు నిరుపమానమని మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్) డైరెక్టర్ పీ సుధారెడ్డి అన్నారు. రేయనకా పగలనకా ప్రజల భద్రతకు పోలీసులు చేస్తున్న కృషి వేళా కట్టలేనిదని అన్నారు. హైదరాబాద్ లోని నానక్ రామ్ గూడ లో ఉన్న అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం వద్ద భద్రతా విధులు నిర్వర్తించే తెలంగాణ స్పెషల్ పోలీసులు విశ్రాంతి తీసుకునేందుకు అవసరమైన భవన నిర్మాణాన్ని ఎం ఈ ఐ ఎల్ సొంత ఖర్చులతో చేపట్టింది. అమెరికన్ కాన్సులేట్ ఎదురుగా కేటాయించిన స్థలంలో ఈ భవన నిర్మాణానికి శనివారం ఎం ఈ ఐ ఎల్ డైరెక్టర్ పీ . సుధారెడ్డి శంఖుస్థాపన చేశారు. 50 మంది భద్రతా సిబ్బంది వినియోగించుకునేలా ఈ భవనాన్ని డిజైన్ చేశారు. ప్రీ ఫ్యాబ్రికేటెడ్ పద్ధతిలో త్వరగా ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి పోలీస్ సిబ్బందికి ఎం ఈ ఐ ఎల్ అందించనుంది. ఈ శంఖుస్థాపన కార్యక్రమంలో బెటాలియన్స్ అదనపు డి జీ పీ సంజయ్ కుమార్ జైన్ , మాదాపూర్ డీసీపీ రితిరాజ్ , కొండాపూర్ బెటాలియన్ కమాండెంట్ ఎం రామకృష్ణ , అసిస్టెంట్ కమాండెంట్లు ఎం.పార్థసారధి రెడ్డి, ఎస్.రాంబాబు, అమెరికన్ కాన్సులేట్ భద్రతా అధికారులు వెంకట్, సతీష్, రవిచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధా రెడ్డి మొక్కను నాటారు. సుధా రెడ్డి మాట్లాడుతూ తానూ ప్రపంచమంతా పర్యటిస్తుంటాన్ని అయితే ఇక్కడ ఉన్నంత భద్రత అక్కడ కనిపించిందన్నారు. తన స్నేహితులు పలువురు వారి కుటుంబ సభ్యులతో కలిసి లేదా ఒంటరిగా హైదరాబాద్ పర్యటనకు వచ్చినపుడు చాలా భద్రంగా ఉన్నట్లుగా భావిస్తారన్నారు. ఇదంతా పోలీస్ ల వల్లే సాధ్యం అవుతుందన్నారు. ప్రజల రక్షణ కోసం కష్టించే పోలీసుల శ్రమ, సేవకు తగిన గుర్తింపు లభించటం లేదని అన్నారు. ప్రజల కోసం పనిచేసే పోలీసులు ప్రశాంతంగా విధులు నిర్వర్తించగలిగితే ప్రజలందరూ సంతోషంగా ఉంటారని అన్నారు. ఎం ఈ ఐ ఎల్ , సుధా రెడ్డి ఫౌండేషన్లు పోలీసులకు సహకారం అందించేందుకు ఎపుడూ సిద్ధంగా ఉంటాయని అన్నారు. మాదాపూర్ డీసీపీ రితిరాజ్ మాట్లాడుతూ పోలీసులు కష్టతరమైన విధులు నిర్వర్తిస్తుంటారని వారి సంక్షేమం కోసం కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పోలిసుల సంక్షేమానికి ప్రభుత్వం, పోలీస్ శాఖ కృషి చేస్తుందని, అదే సమయంలో స్వచ్ఛంద సంస్థల సహకారం కూడా ఈ విషయంలో తీసుకుంటుందన్నారు. ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా సాయం చేసేందుకు పోలీస్ లు సిద్ధంగా ఉంటారని అలాంటివారికి అండగా ఉండాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పోలీసుల సంక్షేమానికి ఎం ఈ ఐ ఎల్ చేస్తున్న కృషిని రితిరాజ్ అభినందించారు. తమ బెటాలియన్ లో జిమ్ ఏర్పాటు చేయాల్సిందిగా కమాండెంట్ రామకృష్ణ సుధారెడ్డి ని కోరగా ప్రతిపాదన పంపిస్తే తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నానక్ రాంగూడ లో ఉన్న అమెరికన్ కాన్సులేట్ భవనం నలువైపులా కొండాపూర్ లోని టి ఎస్ ఎస్ పీ సిబ్బంది 24 గంటలు కాపలా కాస్తుంటారు. ఒక్కో షిఫ్ట్ లో 24 మంది విధుల్లో ఉంటారు. ఇప్పటి వరకు వీరు పాత ఇనుప కంటైనర్లలో లో ఖాళీ సమయంలో విశ్రాంతి తీసుకునే వారు. అక్కడ సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వారి ఇబ్బందిని గమనించిన బెటాలియన్స్ అదనపు డి జీ పీ సంజయ్ కుమార్ జైన్ సూచనతో బెటాలియన్స్ కమాండెంట్ రామకృష్ణ , అసిస్టెంట్ కమాండెంట్లు ఎం.పార్ధసారధి రెడ్డి, ఎస్.రాంబాబు తదితరులు ఎం ఈ ఐ ఎల్ యాజమాన్యాన్ని కలిసి తమ సిబ్బంది విశ్రాంతి తీసుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాల్సిందిగా కోరారు. ప్రజల రక్షణకు నిరంతరం కృషి చేసే పోలీసులకు సహాయ పడటంలో ఎపుడూ ముందుండే ఎం ఈ ఐ ఎల్ ఎండీ పీవీ కృష్ణారెడ్డి, డైరెక్టర్ సుధారెడ్డి అందుకు తమ సమ్మతిని తెలిపారు.



విశ్రాంతి గృహాన్ని విశాలంగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఒకేసారి 50 మంది పోలీసులు విశ్రాంతి తీసుకునేలా నాలుగు ఏ సిలు, 24 ఫ్యాన్ల సౌకర్యంతో బ్యారెక్స్ నిర్మిస్తున్నారు. పోలీసులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు ప్రత్యేకంగా ఒక భవనాన్ని ఎం ఈ ఐ ఎల్ నిర్మిస్తోంది. అమెరికన్ కాన్సులేట్ భద్రతా సిబ్బందితో పాటు అక్కడ విధులు నిర్వర్తించే సైబరాబాద్ పోలీసులు కూడా ఈ భవనాలు వినియోగించుకోనున్నారు. హైదరాబాద్ లోని అమెరికన్ కాన్సులేట్ దక్షిణ ఆసియాలోనే పెద్దది. ప్రతి రోజు 3500 వీసా దరఖాస్తులను స్వీకరించే సామర్థ్యంతో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ప్రజలకు సేవలు అందించే ఈ కార్యాలయాన్ని పోలీసులు నిరంతరం కాపలా కాస్తుంటారు. వీరి సౌకర్యార్థం ఎం ఈ ఐ ఎల్ ఈ నిర్మాణాన్ని చేపట్టింది.

## భారత్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఆందోళనలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సికిందర్ రెడ్డి

**- విద్యాసంస్థల్లో అధికఫీజులు వాసు లకువ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఉద్యమిస్తుంది**
**- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరె సికిందర్ రెడ్డి**

**ఇబ్రహీంపట్నం వెలుతురు నవంబర్ 1:**



ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్,& టెక్నాలజీ కళాశాలలో యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెనాల్టీ ఫీజులు స్పెషల్ ఫీజులువంటి న్యాయమైన రుసుముల వసుళ్లపై విద్యార్థి భారత్ కళాశాల ఆవరణ లో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు ఈసందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెదిరె సికిందర్ రెడ్డి మాట్లాడుతూ ఏ విద్యా సంస్థలు విద్యార్థుల నుండి అ న్యాయంగా పెనాల్టీ ఫీజులు, స్పెషల్ ఫీజులు వసూలు చేయటం విద్యార్థులపై ఆర్థికభారం వేయటం సరైన పద్ధతి కాదు విద్యాహక్కుల పరిరక్షణ కోసం యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ, ఉద్యమిస్తుంది అన్నారు భవిష్యత్లో విద్యార్థులపై అన్యాయంగా విధానాలకు పాల్పడే ఏ సంస్థ ను కూడా ఉపేక్షించేదిలేదని హెచ్చ రించారు విద్యారంగంలో పారదర్శక తన్యాయం కోసం మాఉద్యమం కొనసాగుతుందని అన్నారు వెంటనే విద్యా సంస్థలు పెనాల్టీల పేరిటస్పెషల్ ఫీజులు వసూలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షం లో యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఉద్యమం వేగవంతం చేస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుక్కల నరేందర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్తిక్ పటేల్, అయాన్ పటేల్ ప్రభాస్ కళ్యాణ్ ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబ్దుల్లా భాస్కర్ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ వెదిరె అక్షయ్ రెడ్డి తుమ్మలూరి మణి బన్నీ రామ్ చరణ్ రెడ్డి స్వాతిక్ చారి తేజ తదితరులు పాల్గొన్నారు

## బండలేమూర్ గ్రామాన్ని సందర్శించిన పశుసంవర్ధకశాఖ అధికారి జెడి మదుసుదన్

**- తమగోడును విన్నవించుకున్న రైతులు**
**- పశువులను వారం రోజులలో తరలించేలా చర్యలు తీసుకోవాలి**
**- బండలేమూర్ మాజీ సర్పంచ్ పోచ మోని కృష్ణ**

**మంచాల వెలుతురు నవంబర్ 1:**




మంచాల మండలం బండలేమూర్ గ్రామంలో రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్న అడవి పశువులను తరలించి రైతుల పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాజీసర్పంచ్ పోచమోని కృష్ణ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది వెంటనే స్పందించిన కలెక్టర్, పశుసంవర్ధక రంగారెడ్డి జిల్లా జెడి మధుసూదన్ కు బండలేమూర్ గ్రామానికి వెళ్ళాలి అని ఆదేశాలు జారీ చేశారు వెంటనే జెడి మధుసూదన్ బండాలేమూర్ గ్రామానికి చేరుకొని రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నాడు ఈసంర్భంగా మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ పల్లె వీరయ్య రైతులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈప్రాంతంలో సుమారుగా 100 పశువులు విచ్చల విడిగా తిరుగుతూ రైతులు వేసిన పంటలను మేసినాశనం చేస్తున్నాయని అన్నారూ దీంతో అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు సుమారు వెయ్యి ఎకరాల్లో పంటలు వేయకుండా భూములు పడవుగా ఉంటున్నాయి అన్నారు ఉన్న ఒక్కటి రెండు ఎకరాల్లో పంటలు వేసుకోక పోవడంతో బతక లేని పరిస్థితి ఏర్పడింది పంటలు వేయక పోవడంతో రైతు బరోసా సహాయం అందడం లేదని అన్నారు కొద్దిపాటి రైతులు వేసిన పంటలను కాపాడుకోవడానికి రాత్రింబవళ్లు పంటలకు కపాల ఉండటానికి నానా అవస్థలు పడుతున్నారని అన్నారు 10 సంవత్సరాలుగా పంటలు పశువులు మెసిపోతున్నాయని పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు ఇప్పటికైనా ఇక్కడి పశువులను తరలించాలని తరలించి తమ పంట పొలాలను కాపాడాలని కో రారు పశు వులను వారం రోజుల్లో తరలించకపోతే రైతులమంతా కలిసి వాటిని తరలించడానికి పూనుకుంటామని అందుకు అధికారులు అనుమతి ఇవ్వాలని చెప్పికోరారు కోరారు అనంతరం జెడి మధుసూదన్ మాట్లాడుతూ రైతుల ఆవేదన పరిస్థితులు అన్నిటిని రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్ కి రిపోర్టు అందజేసి రైతులకు న్యాయం జరిగేలా చూస్తాను రైతుల పంటలకు నష్టం కలిగిస్తున్న పశువులను తరలించడానికి చర్యలు తీసుకుంటాం అని అన్నారు ఈకార్యక్రమం లో పశుసంవర్ధక ఆరుట్ల డాక్టర్ వనజ రైతులు మాజీ వార్డ్ మెంబర్ సుదర్శన్,గడ్డం అంజయ్య నాతి చంద్రయ్య జోగు సాయిలు జక్కలి శంకరయ్య బినమొని రాములు జపాల శంకర్ జాపల శ్రీను పార్వతి శ్రీశైలం జరూపుల కిషన్ సఖ్య జోగు సుందరయ్య తదితరులు ఉన్నారు.

## కార్తీక ఏకాదశితో ఆలయాల్లో రద్దీ

**యాదగిరిగుట్ట, నవంబర్1( వెలుతురు):**

కార్తిక మాసం శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మహా విష్ణువు ఆలయాల వద్ద భక్తుల తాకిడి కనిపించింది. 'ఓం నమో భగవతే వాసుదేవాయ' అన్న నామస్మరణతో ఆలయ ప్రాంగణ్యా మారుమోగాయి. యాదగిరిగుట్టతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. దీనిని చిలుకు ఏకాదశి కూడా అంటారు. దీంతో హైదరాబాద్ సహా తెలుగు రాష్ట్రాల్లోని అన్న వైష్ణవాలయాల్లో రద్దీ నెలకొంది. యాదాద్రితో పాటు రత్నగిరి, నగరంలోని టిటిడి వెంకటేశ్వరాలయాలు,





పాతబస్ఈ రంగనాథ ఆలయంలో రద్దీ కనిపించింది. శ్రీకాకుళం జిల్లా, జలుమూరు మండలం, చిన్నదూగం కూడలిలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకునేందుకు కోటబొమ్మాళి, జలుమూరు, నరసన్నపేట మండలాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆమదాలవలస మండల ప్రాంతాల్లోనూ విష్ణు, శివ ఆలయాల్లో ఏకాదశి సందర్భంగా శనివారం భక్తులు పోటెత్తారు. కార్తిక ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో సుమారు కిలోమీటర్ పొడవునా బారులు తీరారు. కార్తిక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు.

# తెలంగాణను ఎకో టూరిజం హబ్ చేస్తాం

చేయబోతున్నట్లు తెలిపారు. నర్సాపూర్‌కు ఎవరు వచ్చినా ...అర్బన్ ఎకో పార్కును సందర్శించి అక్కడి పరిసరాలు, ప్రకృతి అందాలను తనివితీరా ఆస్వాదించేలా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఇక్కడ వాచ్‌టవర్ అందరినీ ఆకట్టుకుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వాచ్‌టవర్ ఎక్కి అటవీ ప్రాంతం అంతా చూడటం ఓ గొప్ప అనుభూతిగా ఉంటుదన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో ఉన్న ప్రైవేట్ కాటేజీలను తలదన్నేలా ఇక్కడ అర్బన్ ఎకో పార్కులో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.







ఇక ప్రస్తుతం నగరాలన్నీ కాలుష్యం బారిన పడుతున్నాయి, ఈ నేపథ్యంలో పచ్చదనం కాపాడేందుకు ఎకో పార్కులను మెరుగుపరచడం, మరింత అభివృద్ధి చేయడం అనివార్యంగా మారిందని మంత్రి వివరించారు. గతంలో మన మానవ జీవన విధానం అడవుల్లోనే ప్రారంభమైందని, ఇప్పుడు పట్టణీకరణ పేరుతో పెరిగిన కాలుష్యం కారణంగా ప్రజలంతా మళ్ళీ అడవుల వైపు చూస్తున్నారన్నారు. అందుకే తమ ప్రభుత్వం అర్బన్ ఎకో పార్కు అభివృద్ధి పరిచిందన్నారు. ప్రస్తుత యాంత్రీకరణ జీవన విధానంలో వారంతంలో ఒక్కసారైన కుటుంబం ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేందుకు అర్బన్ ఎకో పార్క్ లో అన్నీ సౌకర్యాలు ఉన్నాయన్నారు. అయితే కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు అడవులను ఫోన్‌లలో, ఇన్‌స్టాగ్రాం రీల్స్ లో చూపుతున్నారని, దీనంత దారుణం మరొకటి లేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ కళ్లముందు సహజ సిద్ధంగా సాక్షాత్కరిస్తే అద్భుతంగా ఉంటుందని వివరించారు. అందుకే అర్బన్ ఎకో పార్కులను అటవీ శాఖ ఏర్పాటు చేసిందన్నారు. పర్యాటక పరంగా నర్సాపూర్ మరింత అభివృద్ధి చెందనుందని, ఇప్పటికే అర్బన్ పార్కుకు సందర్శకుల తాకిడి పెరిగిందని అధికారులు చెబుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ఎకో పార్క్ లో పాత కాటేజీల పనులు పూర్తి చేయడంతో పాటు కొత్తగా మరిన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతంలో 21 కాటేజీలు, ఒకే బ్లాక్‌లో ఉండే విధంగా మరో 12 కాటేజీలు, ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ సెంటర్, సెమినార్ హాల్, ఇండోర్, అవుట్‌డోర్ గేమ్స్, నెట్ క్రికెట్‌తో పాటు స్విమ్మింగ్ పూల్, పర్యాటకులకు భోజన సదుపాయం కల్పించేందుకు రెస్టారెంట్, దానిని ఆనుకొని కిచెన్ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు .అంతేగాక కాటేజీల పరిసరాల్లో అక్కడక్కడ ఖాళీ స్థలంతో పాటు కొంత ఏరియాలో మొక్కలు నాటామన్నారు. 4,300 ఎకరాలలో జిల్లా అటవీ విస్తీర్ణం ఉండగా 600 ఎకరాలలో నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కు, ఆఫీసర్స్ గెస్ట్‌హౌజ్, పర్యాటకుల కాటేజీలు, రిసెప్షన్ సెంటర్స్, కిచెన్ కం స్టోరేజీ తదితర వసతులను మెరుగుపరుస్తున్నట్లు మంత్రి తెలిపారు. పార్కులో చెక్‌డ్యామ్స్, రాక్ ఫీల్ డ్యాం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే పార్కులో ట్రెక్కింగ్, సైక్లింగ్ వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దీంతో పాటు నర్సాపూర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో చిన్న కొండలు, రాతి మైదానాలతో కూడి ఉంటుందన్నారు. చుక్కల జింకలు, నెమళ్లు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పందులు వంటి జంతువులు ఇక్కడ నివసిస్తున్నాయని మంత్రి తెలిపారు. అతిథి గదులతో కూడిన బ్యాంకెట్ హాల్ , పర్యావరణ విద్యా కేంద్రం (క్లాస్ రూములు, బోర్డ్ రూమ్, మ్యూజియం) ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. నడక మార్గాలు, నీరు, విద్యుత్, అగ్ని మాపక వ్యవస్థ,తో పాటు సీసీ కెమెరాల మానిటరింగ్ వ్యవస్థ, పిల్లల ఆట స్థలం, బాక్స్ క్రికెట్, టేబుల్ టెన్నిస్, చెస్ మొదలైన ఆటలు ఆడుటకు సౌకర్యాలు ఏర్పాటు చేశామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్ ,ప్రధాన అటవీ సంరక్షణ అధికారి,సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి ,విష్ణు చైతన్య రెడ్డి ,జిల్లా అటవీ అధికారి జోజీ, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# “క్రియేటివిటీ హబ్”గా హైదరాబాద్









**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 01:**
హైదరాబాద్ కేవలం “ఐటీ రాజధాని”గా మాత్రమే కాదు, భారతదేశపు “క్రియేటివిటీ హబ్”గానూ తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ వీఎఫ్ఎక్స్ యానిమేషన్ అండ్ గేమింగ్ అసోసియేషన్(టీవీఏజీఏ) సంయుక్తాధ్వర్యంలో హైటెక్ సిటీలోని హెచ్ఐసీసీలో రెండ్రోజుల పాటు “ఇండియాజాయ్ 2025” పేరిట నిర్వహించనున్న “ఇండియాస్ ప్రీమియర్ మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ కాంగ్రెగేషన్”ను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. సాంకేతికత, సృజనాత్మకత కలిసే చోటుగా హైదరాబాద్ పిక్సెల్, కవిత్వం, అవకాశాల నగరంగా ప్రపంచానికి మార్గ నిర్దేశం చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. క్రియేటివ్ రంగానికి చేయుతనిచ్చేలా క్రియేటివ్ ఫ్యూచర్స్ ఫండ్, ఈస్పోర్ట్స్ అకాడమీ, మహిళా క్రియేటర్ల కోసం ప్రత్యేక ప్లాట్‌ఫామ్ ను ప్రభుత్వంతో కలిసి ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని సంబంధిత దిగ్గజ సంస్థలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 3.1 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశ గేమింగ్ పరిశ్రమ విలువ 20 శాతం సీఏజీఆర్ తో 2028 నాటికి 6 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్నారు. భారతదేశ మొత్తం వీఎఫ్ఎక్స్ అవుట్ పుట్ లో మన వాటా సుమారు 25 శాతం ఉండటం మనకు గర్వకారణమన్నారు. హైదరాబాద్ ఓటీటీ కంటెంట్ ప్రొడక్షన్ లో 35 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఇక్కడి ఎకో సిస్టంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇమేజ్ టవర్, ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ సిటీ తదితరాల అందుబాటులోకి వస్తే ఈ ఎకో సిస్టం మరింత పటిష్టం అవుతుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఇమేజ్ టవర్ ను వచ్చే ఏడాదిలో అందుబాటులోకి తెస్తామన్నారు. క్రియేటివిటీలో సానుభూతి, వైవిధ్యం, సస్టైనబిలిటీ, భారతీయ గుర్తింపు ప్రతిబింబించేలా చొరవ తీసుకోవాలని యువ క్రియేటర్స్ కు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం నియంత్రించేదిగా కాకుండా “కో క్రియేటర్” గా మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ దిల్ రాజు, యువ కథానాయకుడు తేజ సజ్జా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్, టీవీఏజీఏ ప్రెసిడెంట్ రాజీవ్ చిలక, కార్యదర్శి మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోచుకున్న బిఆర్ఎస్‌కు ఓటు అడిగే హక్కులేదు.

**హైదరాబాద్ వెలుతురు నవంబర్:**

పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుతిన్న బిఆర్ఎస్ నాయకులకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ఓటు అడిగే హక్కులేదని రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం నాడు మాజీ మంత్రి , కాంగ్రెస్ నేత పిజేఆర్ తల్లితండ్రుల పేరు కలిగిన శివమ్మ, పాపిరెడ్డి హిల్స్‌లో మంత్రి పొంగులేటి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో పిజేఆర్ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన తర్వాత ఇంతవరకు మళ్లీ అటువంటి అభివృద్ధే లేదని అన్నారు. ధనిక తెలంగాణాను అప్పుల్లో ముంచిన గత పాలకులు పేదలకు ఇండ్లు కట్టిస్తే కమీషన్లు రావని కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను చేపట్టారని ఆరోపించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేని బి ఆర్ ఎస్ నేతలు ఇప్పుడు కేవలం 20 నెలల్లో కాంగ్రెస్ ఏమీ చేయలేదంటూ సరిపోల్చుతున్నారని వారి అజ్ఞానానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని అన్నారు. ఎన్నికల తర్వాత తాను ప్రత్యేకంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి వచ్చి పేదలకు ఇండ్లపట్టాలు, ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండు విడతల్లో పేదలకు ఇండ్లు మంజూరు చేస్తూ ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల చొప్పున అందజేస్తుందని తెలిపారు. పదేళ్లు రాష్ట్రాన్ని ఈ నియోజకవర్గాన్ని దోచుకుతిన్న టిఆర్ఎస్ కు ఓట్ల అడిగే హక్కు లేదని, బిఆర్ఎస్ బిజెపి ఒకతాను ముక్కలే, గత పార్లమెంటు ఎన్నికల నుంచి వాటి మధ్య పొత్తు ఉందని అన్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు తథ్యమని అందువల్లే బి ఆర్ ఎస్ మాజీ మంత్రులు అక్కసుతో మాట్లాడుతున్నారని, ఆ మాజీ మంత్రులు భాష సంస్కరించుకోవాలని పొంగులేటి హితవు పలికారు. ఈ ఎన్నికలతో బి ఆర్ ఎస్ నేతలు చెంప చెళ్లుమనేలా కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఎన్నికలు అయ్యాక ఈ నియోజకవర్గానికి వస్తా ఇక్కడ సమస్యలు పరిష్కరిస్తానని, తన పాదయాత్రలో పలువురు ప్రజలు చెప్పిన సమస్యలు తీరుస్తానని హామీఇచ్చారు. అంతేగాక అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో కోటి రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈ నియోజకవర్గం లోని ఎస్.పి.ఆర్ హిల్స్ ప్రాంతంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన వందమంది మైనార్టీ యువకులకు, మరో వంద మంది మహిళలకు కాంగ్రెస్ కండువాలు కప్పి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రికి గజపూల మాల, నృత్యాలతో అక్కడి ప్రజలు స్వాగతం పలికారు.





# ట్రంప్ అధికారాలకు సెనెట్ చెక్...



**న్యూయార్క్, నవంబర్1( వెలుతురు):**
అమెరికా ఫస్ట్.. గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదాలతో అమెరికన్లను ఆకట్టుకుని.. రెండోసారి అధికారంలోకి వచ్చాడు డొనాల్డ్ ట్రంప్. ఆయన బాధ్యతలు చేపట్టి పది నెలలైంది. కానీ అమెరికన్లు, అమెరికాలోని విదేశీయులు, ప్రపంచ దేశాలు.. పది నెలల పాలను పదేళ్ల భారంగా భావిస్తున్నారు. అమెరికా ఫస్ట్ పేరుతో ట్రంప్ చేస్తున్న అరాచకాలతో అందరూ ఇబ్బంది పడుతున్నారు. నచ్చిన దేశాలపై తక్కువ.. మాట వినని దేశాలపై భారీగా దిగుమతి సుంకాలు(టారిఫ్‌లు) విధించారు. టారిఫ్‌ల అంశం తన పరిధిలో లేకపోయినా ఏకపక్షంగా అధికారిక ఉత్తర్వులు జారీ చేసి అమలు చేస్తున్నారు. అయితే ట్రంప్ దూకుడుకు సెనేట్ బ్రేక్ వేసింది. అంతర్జాతీయ టారిఫ్‌లను సెనేట్ గట్టిగా వ్యతిరేకించింది. 51-47 ఓట్లతో టారిఫ్‌ను ఓడించింది. దీంతో వాణిజ్య యుద్ధాలు ముగిసే అవకాశం కనిపిస్తోంది. ఇది రెండు పార్టీల సమ్మతితో జరిగిన మొదటి పెద్ద విజయం, దేశీయ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశను చూపిస్తోంది. సెనేట్‌లో డెమోక్రట్లు ప్రధానంగా మద్దతు ఇచ్చినప్పటికీ, నలుగురు రిపబ్లికన్ సెనేటర్లు కీలకంగా మలుపు తిప్పారు. ఈ వారం ముందు బ్రెజిల్, కెనడా టారిఫ్‌లపై కూడా సారూప్య ఓట్లు జరిగాయి. ఈ ఘటనలు ట్రంప్ విధానాలకు సవాల్‌గా మారాయి. ఆర్థిక నిపుణులు ధరల పెరుగుదలను నివారించే అవకాశంగా చూస్తున్నారు. ఇది కాంగ్రెస్ అధికారాలను పునరుద్ధరించే సంకేతం.టారిఫ్‌లు రద్దు కావడంతో దిగుమతులు సులభతరమవుతాయి. ఉత్పత్తి ధరలు తగ్గుతాయని నిపుణులు అంచనా. ఇది ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో లాభాలను పెంచుతుంది. అయితే, దేశీయ ఉత్పాదకులకు సవాళ్లు పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే విదేశీ పోటీ తీవ్రమవుతుంది. మొత్తంగా, ఈ మార్పు జీడీపీ పెరుగుదలకు సహాయపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. సెనేట్ నిర్ణయం ట్రంప్ పాలనకు పెద్ద దెబ్బ. రిపబ్లికన్ పార్టీలో విభేదాలు బయటపడ్డాయి. 2026లో జరిగే ఎన్నికలపై ఇవి ప్రభావం చూపుతాయి. ట్రంప్ ఈ చర్యలను ‘అత్యవసరం‘గా ప్రకటించినా, సెనేట్ దాన్ని ప్రతిపక్షం చేసింది. ఇది అధ్యక్ష అధికారాలను పరిమితం చేసే చట్టాల చర్చను రేకెత్తిస్తుంది. దీంతో ఇకపై ఏకపక్ష నిర్ణయాలు చెల్లవని సెనేట్ స్పష్టం చేసింది. ఈ బిల్లు ఇప్పుడు హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌లో చర్చకు వస్తుంది, అక్కడ కూడా బైపార్టిసన్ మద్దతు ఉండవచ్చు. దీంతో అంతర్జాతీయంగా, చైనా, యూరోపియన్ యూనియన్‌తో సంబంధాలు మెరుగుపడతాయి, వాణిజ్య ఒప్పందాలు త్వరగా ఏర్పడతాయి. ట్రంప్ ప్రతిస్పందన ఈ ప్రక్రియను ప్రభావితం చేస్తుంది.

# బ్రీత్ ఆనలైజర్ ప్రామాణికం కాదా..



**హైదరాబాద్ నవంబర్1( వెలుతురు):**
డ్రంకన్ డ్రైవ్‌ను అరికట్టేందుకు పోలీసులు బ్రీత్ అనలైజర్‌ను ప్రధానంగా వాడుతున్నారు. ఇప్పుడు దీన్ని చాలా కంపెనీలు, సంస్థలు కూడా వాడుతున్నాయి. ఉద్యోగులు, ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ పరీక్షలు చేస్తుంటారు. అయితే దీనిపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఒక ఉద్యోగిని తీసేందుకు కేవలం ఈ పరీక్షలను ఆధారంగా చేసుకోవద్దని స్పష్టం చేసింది. తర్వాత పరీక్షలు నిర్వహించి ఉద్యోగం తీయడంపై నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. బ్రీత్ అనలైజర్ పరీక్షలు ఆర్టీసీలో కూడా చేస్తున్నారు. ఉద్యోగానికి వచ్చిన వెంటనే డ్రైవర్, కండక్టర్లకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనుమానం ఉన్న వారిని పక్కన పెడుతున్నారు. ఇలాంటి కేసులో ఏకంగా ఓ ఉద్యోగిని ఉద్యోగం నుంచి తొలగించడాన్ని తెలంగాణ హైకోర్టు తప్పుపట్టింది. కేవలం బ్రీత్ అనలైజర్ పరీక్షతో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సరికాదని తేల్చి చెప్పింది. రక్త పరీక్షలు ఇతర పరీక్షలు నిర్వహించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మదిరి డిపోకు చెందిన డ్రైవర్‌ను డిపో మేనేజర్ ఉద్యోగం నుంచి తొలగించారు. ఏప్రిల్ 25న తీసుకున్న ఈ నిర్ణయం వివాదాస్పదమైంది. మద్యం సేవించి ఉద్యోగానికి వచ్చారని, అంతే కాకుండా స్థానికంగా జరిగిన ధర్నాలో కూడా పాల్గొన్నారనే కారణంతో ఈ చర్యలు తీసుకున్నారు. తన వాదన వినకుండా ఇలాంటి చర్యలు తీసుకోవడంపై ఆయన కోర్టును ఆశ్రయించారు. తనకు మద్యం అలవాటు లేకపోయినా బ్రీత్ అనలైజర్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిందని ఉద్యోగం నుంచి తీసేశారని పిటిషన్ దాఖలు చేశారు. ఆర్టీసీ డ్రైవర్ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేసును విచారించిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు బ్రీత్ అనలైజర్ పరీక్షలు కేవలం ప్రాథమిక ఆధారమేనని స్పష్టం చేశారు. వీటి ఆధారంగానే ఉద్యోగం నుంచి తీసేంత చర్యలు సరికాదని పేర్కొన్నారు. రక్త, మూత్ర నమూన పరీక్షలు చేసిన తర్వాత నిర్ధారించుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ డిపో మేనేజర్ తీసుకున్న చర్యలు చట్టవిరుద్ధమని తెలిపారు. అంతే కాకుండా ధర్నాలో చాలా మంది పాల్గొన్నప్పటికీ కేవలం ఒక వ్యక్తిపై తీసుకున్న చర్యలు కక్షపూరితంగా ఉన్నట్టు కనిపిస్తోందని కోర్టు అనుమానం వ్యక్తం చేసింది. అందుకే డిపో మేనేజర్ ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసింది కోర్టు. తిరిగి డ్రైవర్‌ను ఉద్యోగంలో తీసుకోవాలని ఆదేశించింది.

# శ్రీదర్ బాబు కామెంట్స్ పై నెటజన్ల సెటైర్లు

**హైదరాబాద్, నవంబర్1( వెలుతురు):**
ఆశ పడవచ్చు. కానీ ఆ ఆశకు హద్దు ఉండాలి.. అర్హత ఉండాలి. దానిని సాధించాలి అన్న తపన ఉండాలి. కష్టపడాలి. అందరినీ కలుపుకుపోవాలి. రాజకీయాల్లో నేతలకు ఆశలు ఎక్కువ. పదవీ వ్యామోహంతోపాటు, సంపాదించాలి.. కీలక పదవులు అలంకరించాలని ఆశపడతుంటారు. చాలా మందికి అవి నెరవేరవు. కొందరికి అదృష్టంతో కలిసి వస్తాయి. అయితే ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ నేతల ఆశలు చూస్తే మాత్రం అత్యాశే అనిపిస్తోంది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన చాలా హామీలు నెరవేర్చలేదు. ఇక హైడ్రా, ధాన్యానికి బోనస్, పింఛన్ల పెంపు, మహిళలకు రూ.2,500 సాయం, విద్యార్థినులకు స్కూటీలు వంటివి అమలుకు నోచుకోలేదు. హైడ్రా హైదరాబాద్ వాసులను దెబ్బతీస్తోంది. ఇలాంటి తరుణంలో హస్తం నేతలు తాము రాబోయే 30 ఏళ్లు అధికారంలో ఉంటామని వ్యాఖ్యానించడం కొత్త చర్చకు దారితీసింది. మొన్నటి వరకు రేవంత్‌రెడ్డి పదేళ్లు నేనే సీఎం అని ప్రకటించారు. ఇప్పుడు మంత్రి శ్రీధర్‌బాబు 30 ఏళ్లు తమదే అధికారం అని చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో మాజీ క్రికెట్ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ మంత్రి పదవి గురించి ‘మీడియాలోనే తెలిసింది, నాకు అధికారిక సమాచారం లేదు‘ అని చెప్పడం పార్టీలో అంతర్గత విభేదాలకు నిదర్శనం.శ్రీధర్ బాబు వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలోని ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత, పార్టీ ’రైజింగ్ తెలంగాణ’ విజన్‌తో ముందుకు సాగుతోంది. ఆరు హామీల అమలు, ఉద్యోగ నియామకాలు, పెట్టుబడుల ఆకర్షణ వంటి చర్యలు ప్రజల్లో బలం పెంచాయి. అయితే 30 ఏళ్లు అధికారం అత్యాశే అని విశ్లేషకులు పేర్కొంటున్నారు. బీజేపీ బలపడటం, బీఆర్ఎస్ పునరుద్ధరణ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో హామీలు నెరవర్చేకపోవడం పెద్ద మైనస్.కాంగ్రెస్‌లో మంత్రులు బహిరంగంగా వ్యాఖలు వివాదాస్పదమవుతున్నాయి. దీనిపై శ్రీధర్‌బాబు స్పందిస్తూ పార్టీలో ప్రజాస్వామ్యం ఎక్కువ అని పేర్కొన్నారు. ఇది ఒకవైపు సానుకూలం.. మరోవైపు బలహీనత కూడా. కాంగ్రెస్ అంటేనే కుమ్ములాటలు. ఒకరి ఎదుగుదలను మరొకరు ఓర్వలేనంత ప్రజాస్వామ్యం. ఇలాంటి పార్టీ ప్రజలను ఆకట్టుకుని 30 ఏళ్లు అధికారంలో ఉండడం అంత ఈజీ కాదు.తెలంగాణలో అధికార కాంగ్రెస్ ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. అంతర్గత విభేదాలు, విపక్షాల పునరుజ్జీవనం, ఆర్థిక సమస్యలు. బీఆర్ఎస్ యువతను ఆకర్షించడానికి ప్రయత్నిస్తోంది. బీజేపీ జాతీయ అంశాలతో బలపడుతోంది. అయితే, యువత ఉద్యోగాలు, మహిళల సాధికారత, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు వంటివి పార్టీని బలపరుస్తాయి.

శ్రీధర్ బాబు వంటి నాయకులు ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తూ, ఏకత్వాన్ని కాపాడితే, ఈ కల సాధ్యం కావొచ్చు. కానీ రాజకీయ చరిత్ర చూస్తే, దీర్ఘకాలిక ఆధిపత్యం పాలసీలపై ఆధారపడి ఉంటుంది, వ్యక్తిగత వ్యాఖ్యలపై కాదు.శ్రీధర్ బాబు వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని ధైర్యాన్ని చూపిస్తున్నాయి, కానీ అవి పరీక్షల సూచనలు కూడా. 30 ఏళ్లు ఆధిపత్యం కలలు కాకుండా నిజమవ్వాలంటే, అంతర్గత ఏకత్వం, పారదర్శకత, ప్రజా సంక్షేమం మీద దృష్టి పెట్టాలి. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటారు - కాంగ్రెస్ దాన్ని అందిస్తే, ఈ కల నిజమవుతుంది. లేకపోతే, రాజకీయాల్లో ఆర్పు తప్పదు

# 2 గంటలకు 11 కోట్లు

**హైదరాబాద్, నవంబర్1( వెలుతురు):**



ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఒక్క సలహా కోసం రూ.11 కోట్లు డిమాండ్ చేసిన ఘటన చర్చనీయాంశమైంది. హైదరాబాద్‌కు చెందిన ఓ ఇంజనీరింగ్ కంపెనీ కొత్త ప్రొడక్ట్ మార్కెటింగ్ కోసం ఆయన సలహా కోరగా.. కేవలం రెండు గంటల కన్సల్టేషన్ కోసం ఈ భారీ మొత్తం అడిగినట్లు సమాచారం. 2019లో వైఎస్సార్‌సీపీకి వ్యూహకర్తగా పనిచేసి తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన ప్రశాంత్ కిషోర్, ప్రస్తుతం రాజకీయాలతో పాటు వ్యాపార, సలహా రంగాల్లోనూ కొనసాగుతున్నారు. అయితే ఈ ఫీజు వివరాలు బయటకు రావడంతో సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరుగుతోంది.ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తన వృత్తిపరమైన సేవలకు తీసుకునే భారీ ఫీజు గురించి చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారాయి. కేవలం ఒక్క సలహా కోసం ఆయన ఏకంగా రూ. 11 కోట్లు డిమాండ్ చేశారని.. ఆ మొత్తాన్ని ఫీజుగా తీసుకున్నానని ఆయన ఇటీవల స్వయంగా వెల్లడించారు. ప్రశాంత్ కిషోర్ ఈ సలహా సేవలను హైదరాబాద్‌కు చెందిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్‌కు అందించినట్లు తెలుస్తోంది.నవయుగ కంపెనీ తమ నూతన ఉత్పత్తిని మార్కెట్‌లోకి విడుదల చేసేందుకు అవసరమైన వ్యూహాలు, సలహా కోసం ప్రశాంత్ కిషోర్ నుంచి కన్సల్టేషన్ కోరింది. వారి ఉత్పత్తిపై ఆలోచనలు పంచుకోవడం, మార్కెటింగ్ టిప్స్, వ్యూహాత్మక సలహా అందించడానికి ప్రశాంత్ కిషోర్ కేవలం రెండు గంటల సమయాన్ని వెచ్చించినందుకు గాను ఈ భారీ మొత్తాన్ని ఫీజుగా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇది ఆయన వ్యూహకర్తగా వ్యక్తిగత బ్రాండ్‌కు ఉన్న అపారమైన విలువను స్పష్టం చేస్తుంది.ప్రశాంత్ కిషోర్ ప్రస్తుతం బిహార్ రాజకీయాల్లో జన్ సురాజ్ పార్టీని స్థాపించి చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నారు. తన రాజకీయ కార్యక్రమాలకు నిధులు ఎక్కడ నుంచి వస్తున్నాయని ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో ఆయన ఈ ఆదాయ వివరాలను ఇటీవల బయటపెట్టారు. తాను అందుకున్న ఫీజుపై జీఎస్టీ , ఆదాయ పన్ను సక్రమంగా చెల్లించి, మిగిలిన మొత్తాన్ని తన పార్టీకి విరాళంగా ఇచ్చానని ఆయన ధైర్యంగా ప్రకటించారు. డొల్ల కంపెనీల నుంచి నిధులు వస్తున్నాయనే ఆరోపణలను ఆయన బలంగా తిప్పికొట్టారు. ప్రశాంత్ కిషోర్ గతంలో 2019 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యూహకర్తగా పనిచేసి.. ఆ పార్టీ ఘన విజయానికి కీలక భూమిక పోషించారు. దీని ద్వారా తెలుగు రాష్ట్రాల్లో ఆయనకు విశేష ప్రాచుర్యం లభించింది. ప్రశాంత్ కిషోర్ ఈ అసాధారణ సంపాదన కేవలం ఎన్నికల వ్యూహాలకే పరిమితం కాకుండా.. కార్పొరేట్ రంగంలో కూడా ఆయన వ్యూహాత్మక సలహాకు ఉన్న అత్యధిక డిమాండ్‌ను తెలియజేస్తుంది.

# టెండర్లు లేకుండానే పనులు

**మెదక్, నవంబర్1( వెలుతురు):**

అన్ని విషయాలు అధికారులకు తెలిసిన అక్కడ ఏమి జరగట్లేదు అంత నిజాయితీగానే జరుగుతుంది అన్నట్టు వ్యవహరి స్తున్నారు. చిన్న కరెంటు మీటర్ నుంచి విద్యుత్ కనెక్షన్ కావాలనుకున్న నిబంధనల కంటే ఎక్కువ మామూళ్ళు ముట్ట చెప్పాల్సిం దే. ట్రాన్స్ఫార్మర్, ప్రభుత్వ కార్యాలయాలు, అనధికార వెంచర్లు.రైస్ మిల్లులు విషయానికి వస్తే ఈ అంచనాలు అంకెలు అధికారు లు కాంట్రాక్టర్లు కలిసి ఎంత చెబితే గంతే అంటున్నారు విద్యుత్ వినియోగదారులను నియంత్రించాల్సిన అధికార యంత్రాంగం అటువైపు చూడడమే మానేసింది.ఈ అంశాలను పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకుం టూ జిల్లాలో కాంట్రాక్టర్ లతో అధికారుల కుమ్మక్కుఅనే శీర్షిక గురువారం నాడు వెలువడింది పాఠకులకు తెలిసిందే ముఖ్యంగా విద్యుత్ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మ క్కు సంఘటన లో భాగంగానే ప్రధానంగా జిల్లా కేంద్రంలో డిఈ కనుసన్నల్లో పనులు కాంట్రాక్టర్ల దగ్గర పర్సెంటేజి తీసుకొని పనులు అప్పచెప్పి సొమ్ముచేసు కుంటున్నట్లు కొంత మంది సహచర కాంట్రాక్టర్ లు చెబుతున్న మాట .కాంట్రాక్టర్ లతో దావత్ పేరిట విందులు, వినోదాల తో పాటు కమీషన్ తీసుకొని ప నులు చేస్తున్నారని ఆరోపణలు బలంగా ఉన్నాయి. ముఖ్యంగా పేట జిల్లా కేంద్రంలో చేనేత భవనానికి ఎలాంటి టెండర్లు స్వీకరించకుండానే కమీషన్ తీసుకొని ఒకే కుటుం బానికి చెందిన ముగ్గురు అన్నదమ్ముల్లో ఒక్కరికే పనులు అప్పగించడం వెనుక ఉన్న అంతరిమేమిటో అధికారులు చెప్పాలి . ఇదిలా ఉండగా మద్దూరు, కోస్గి మండలాలకు చెందిన కాంట్రాక్టర్లుకు పనులు అప్పచె ప్పటం పరిపాటిగా మారింది. ఏది ఏమైనా సరే నాకు మామూళ్ళు వస్తున్నాయా..? లేదా?అన్నది ఆయనకు ఆయనే పొరపాటుగా మారినట్లు తెలుస్తుంది. మక్తల్ నియోజకవర్గంలో విద్యుత్ పనుల విషయంలో సంబంధిత అధికారులపై ఓ హైదరాబాద్ కాంట్రాక్టర్ ఆర్టీఐ కింద సమాచారం ఇవ్వమని దరఖాస్తు చేయగా సమాచారం ఇవ్వకపోగా ఆ విషయమై డి ఇ స్వయంగా తన వాహనంలో సంబంధిత ఏఈ లు, ఏ డి లను వెంట తీసుకుని వెళ్లి ఆ కాంట్రాక్టర్ తో పరిష్కారం చేసుకొన్నట్లు బహిరంగంగా ఇతర కాంట్రాక్టర్ లు చర్చించుకుంటున్నారు.మరి ఇంత బహిరంగంగా ప్రభుత్వానికి ఆదాయం రాకుండా అటువంటి వినియోగదారులకు మాత్రం చుక్కలు చూపిస్తున్నారు. కాసులు కురిపిస్తున్న అనధికార వెంచర్లు ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ శాఖ అధికారి తన జేబుల్లోకి వేసుకొంటుంటే మరి జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా సూపరింటెండెంట్ అధికారికి తెలియకుండా పనులు ఎలా చేస్తారని మిగతా కాంట్రాక్టర్లు చర్చించుకుంటున్నారుఏది ఏమైనా ఇంతవిద్యుత్ శాఖలో ఇన్ని అక్రమాలు చోటు చేసుకుంటుంటే చోద్యం చూస్తున్నారా అని విమర్శ లు సైతం ఉన్నాయి. విద్యుత్ వినియోగదారులు ఏమైపోయినా పర్వాలేదు సంబంధిత అధికారులు మాత్రం కాంట్రాక్టర్లు బాగుపడితే చాలు అన్నట్టుఉంది .నారాయణపేట జిల్లాలో విద్యుత్ అధికారుల తీరు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. ఈ అంశంపై వినియోగదారులు సైతం తీవ్ర నిరాశకు గురి అవు తున్నప్పటికీ వారిని ఓదార్చే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికార యంత్రాం గం నియమ నిబంధనలను అమలు చేస్తూ అడుగులు వేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వినియోగదారులు చెబుతున్న మాట. కాంట్రాక్టర్ల కు ఎవరికి ఏ రకమైనటువంటి పని కావలసి ఉన్న ఆ పనికి సంబం ధించి టెండర్ వేయవలసి ఉంటుంది. ఈ శాఖలో ఆ నిబంధనలు ఏం చెల్లవు. పోస్టల్ డిపార్ట్మెంట్ పోస్టులో డీటెయిల్ రాకుండా అన్ని అక్కడే కార్యాలయంలో కార్యక్రమం అంతా పూర్తి చేసినప్పటికీ అక్కడే పోస్టల్ నుంచి వచ్చినట్టు టెండర్లు తీస్తారు నచ్చిన వారికి ఇస్తారు.. అంతా ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది ఇక్కడ ఎవరికి ఏ పని కావాలో ఉన్నత అధికారులు మాత్రమే నిర్ణయిస్తారు. ప్రజాప్రతినిధులు సైతం ఇందుకు మద్దతు పలుకుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఈ విధానానికి ఇచ్చేవరకు నియమ నిబంధనలకు స్వాగతం పలకాలని కాంట్రాక్టర్లతోపాటు వినియోగదారులు ఆసక్తి కనపరుచుతున్నారు. ఇంత బహిరంగంగా ప్రభుత్వానికి ఆదాయం రాకుండా పనులు చేస్తుంటే విజిలెన్స్ అధికారులు నిద్ర పోతున్నారా అనే విమర్శలు సైతం ఉన్నాయి ఇకనైనా అనధికార టెండర్ల పనులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# జూబ్లీహిల్స్ లో జోరుగా ఎన్నికల ప్రచారం

## బ్రిగేడ్ సిటాడెల్‌లో వాకర్స్ మీట్ లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు








**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 1:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఎర్రగడ్డ డివిజన్ లోని బ్రిగేడ్ సిటాడెల్ అపార్ట్మెంట్ లో వాకర్స్ మీట్ నిర్వహించారు. స్పోర్ట్స్ లాంజ్ లో అపార్ట్మెంట్ వాసులతో కలిసి షటిల్, టేబుల్ టెన్నిస్ ఆడారు. జిమ్ లో కాసేపు ఉత్సాహంగా గడిపారు. అనంతరం వారితో సమావేశమయ్యారు. మూుఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఈ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, తదితర పథకాల్ని లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ విస్తరణ, అభివృద్ధి పనుల గురించి వివరించారు. చేతి గుర్తుకు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. మీరంతా ఉన్నత విద్యావంతులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు. మీ అందరి సహకారంతో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలిచి, ఈ ప్రాంతాన్ని మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతాం. రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, సీసీ కెమెరాలు, వైఫై జోన్లు అన్నీ అందుబాటులోకి తెస్తాం" అని హామీ ఇచ్చారు.దమాజీ ముఖ్యమంత్రి కెసీఆర్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, ఇష్టారీతిన వ్యవహరించి రూ. 8 లక్షల కోట్ల అప్పులు చేశారని, వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించారు. అయినప్పటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని వెల్లడించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని, ప్రజలు మరోసారి పార్టీకి అవకాశం ఇస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా



ఆపార్ట్‌మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు మంత్రిని సత్కరించారు. కొందరు నివాసులు తమ సమస్యలను నేరుగా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వీటిని త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి ఆశ్వాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, కూడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు

# కాలం చెల్లిపోతున్న కాంగ్రెస్ గ్యారంటీలు

**హైదరాబాద్, నవంబర్1( వెలుతురు):**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయంలో ఐదు గ్యారంటీలు కీలక పాత్ర పోషించాయి. కర్ణాటకలో అక్కడి ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పి ఇక్కడ కూడా అవే హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన రోజే ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. తర్వాత రూ. రెండు లక్షల రుణమాఫీని అమలు చేశారు. దానిపైనా విమర్శలు ఉన్నాయి. ఇక ఎలాంటి గ్యారంటీని అమలు చేయలేదు. సమీప కాలంలో అమలు చేస్తామని కూడా చెప్పలేకపోతున్నారు. దీంతో ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ‘ గ్యారంటీలు’ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చింది. 025 అక్టోబర్ నాటికి, ఈ హామీల్లో కీలకమైనవి అమలు కావడం లేదు. బడ్జెట్ 2025-26లో రూ.56,084 కోట్లు ఈ గ్యారంటీలకు కేటాయించినప్పటికీ, పూర్తి అమలు లేకపోవడంపై BRS, BJPలు తీవ్ర విమర్శలు గుప్పించాయి. కాంగ్రెస్ మేనిఫెస్టో ‘అభయ హస్తం’లో ప్రకటించిన గ్యారంటీల్లో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం ఉన్నాయి. ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. కానీ లబ్దిదారులు ఎంత మంది ఉన్నారో ఇప్పటి వరకూ




ప్రకటించలేదు. రూ. 2 లక్షల రుణమాఫీకి రూ.20,617 కోట్లు ఖర్చు చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది. మహిళలకు RTC బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలవుతోంది. ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల సహాయం చాలా కొద్ది మందికి ఇచ్చారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 నెలవారీ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికీ ఆ పథకం అమలు గురించి ఆలోచించడం లేదు. విద్యార్థులకు విద్యా భరోసా కార్డు (రూ.5 లక్షలు), ఉద్యోగ శిక్షణకు రూ.4,000 స్టైపెండ్ అమలు కాలేదు చేయూత పథకం కింద సామాజిక పెన్షన్లు పేదలకు రూ.4,000 ఇస్తామని హామీ ఇచ్చారు. సామాజిక సంక్షేమం, విద్య, ఆరోగ్యం, రైతు సంక్షేమం, మహిళలు, యువత వంటి విభాగాల్లో చాలా హామీలు మేనిఫెస్టోలో ‘బంగారు తెలంగాణ’కు సంబంధించి, ముఖ్యంగా మహిళలు, పెళ్లి, బంగారం సహాయం వంటి ‘బంగారుతల్లి ‘ వంటి స్కీమ్‌లు ఉన్నాయి. పేద కుటుంబాల్లో కలిగిన బాలికలకు పెళ్లికి 10g బంగారం ం రూ.1 లక్ష సహాయం ఇస్తామన్నారు. అంబేద్కర్ అభయ హస్తం కింద SC/ST కుటుంబాలకు రూ.12 లక్షలు ఇస్తామని చెప్పారు. రెండేళ్లుఅవుతున్నా.. ఇప్పటికీ అమలు చేయడం లేదు. గ్యారంటీలతో పాటు ఇంకా చాలా హామీలు ఇచ్చారు. కళ్యాణమస్తు కింద .. తులం బంగారం ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు.కానీ ఇవ్వడం లేదు. పేదలు ఎదురు చూసే అత్యంత ముఖ్యమైన పథకం.. పెన్షన్లు. ఏపీలో పెన్షన్లు పెంచడంతో తమకూ పెంచుతారని చాలా మంది ఎదురు చూస్తున్నారు. మహిళలకు ఇస్తామన్న రెండున్నర వేలు.. అలాగే ఆటోడ్రైవర్లకు సాయం వంటివి నేరుగా పేదలకు లింక్ అయి ఉన్నాయి. ఇతర పథకాల విషయంలో ఏమో కానీ వీటి అమలు కోసం.. వారు ఎదురు చూస్తున్నారు. రెండేళ్ల పాలన విజయవంతం అయిందని సంబరాలు చేయాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. కానీ ఇలాంటి కీలక పథకాల అమలు విషయం ఈ సంబరాల్లో కచ్చితంగా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.

# కెటిఆర్‌వి అహంకాపూరిత వ్యాఖ్యలు

- **ఆయనపై ఇసి సుమోటో కేసు పెట్టాలి**
- **అక్రమ సంపాదనతో కెటిఆర్‌లో అహం**
- **జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం**
- **మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా**

**హైదరాబాద్,నవంబర్ 1( వెలుతురు):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రోజురోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. పది సంవత్సరాల పాలనలో అక్రమంగా సంపాదించిన అహంతో, ఓటర్లను కొనుగోలు చేసే ప్రయత్నం చేయడం తగదని ఆయన విమర్శించారు. ఓటు కి 5 వేల రూపాయలు అడుక్కోండి అని చెప్పడం అక్షేపణీయం అని వ్యాఖ్యానించిన ఆయన, ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకుని కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటుకు ఆరు వేలు ఇచ్చిన సంస్కృతి కేటీఆర్‌దేనని పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అన్నారు. ఇప్పుడు అదే పద్ధతిలో జూబ్లీహిల్స్‌లో ప్రయత్నిస్తున్నారు. కానీ జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచన కలిగినవారు. వారు డబ్బు రాజకీయాలకు లోనుకావు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిరిగానే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంగా పనిచేస్తోంది. ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచనతోనే పథకాలు అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కొత్త ఉద్యోగాల కల్పన..




ఇవన్నీ మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయని తెలిపారు.అంతేకాకుండా, హైదరాబాద్ అభివృద్ధి కోసం ప్రభుత్వం డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ, రోడ్లు, మౌలిక వసతులపై భారీగా ఖర్చు చేస్తోందని వివరించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. బీజేపీ మూడు అంకెలు దాటని వ్యక్తిని అభ్యర్థిగా పెట్టింది. మీరు బీజేపీకి వేసిన ఓటు బీఆర్ఎస్‌కే వెళ్తుంది, బీఆర్ఎస్‌కి వేసిన ఓటు బీజేపీకే వెళ్తుంది. అందుకే జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించండని ఆయన పిలుపునిచ్చారు.

# పెట్రేగిపోతున్న కామాంధులు

- **పారిశుద్ధ్యకార్మికురాలిపై అత్యాచారం**
- **బాలికపై సామూహిక అత్యాచారం**

**హైదరాబాద్,నవంబర్ 1( వెలుతురు):**

అత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోని బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడో కామాంధుడు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన ఒకరోజు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రతీరోజు లాగే బాధితురాలు తన విధులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఉన్నట్టుండి ఓ వ్యక్తి ఆమెను బలవంతం చేశాడు. ఎర్రగడ్డ ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై కార్మికురాలిపై రాజు అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దారుణ ఘటనపై బాధిత మహిళ బోరబండ పోలీసులను ఆశ్రయించింది. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు రాజును అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తులో రాజు.. పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. నిందితుడు మోడల్ కాలనీలో ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్మెన్‌గా పని చేస్తున్నట్టు సమచారం. ఇదిలావుంటే ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో దారుణం జరిగింది. బాలిక (13)పై సామూహిక అత్యాచార ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు అత్యాచారానికి పాల్పడ్డారు. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ బాలుడు వచ్చి ’నీ తమ్ముడు కింద పడిపోయాడు’ అని బాలికకు మాయమాటలు చెప్పి ఓ ఇంటి వద్దకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత ఇద్దరు బాలురతో కలిసి ఓ యువకుడు.. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక తల్లిదండ్రులు పని మీద హైదరాబాద్ వెళ్లగా, ఇంట్లో ఉన్న నానమ్మ, తాతయ్య బయటకు వెళ్లారు. బాలిక తల్లి.. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారికోసం గాలిస్తున్నామని అన్నారు.

https://epaper.velthuru.com


# వెలుతురు

cinema

## పెద్ది మూవీలో జాన్వీ లుక్స్ అదుర్స్

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 1 :**

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగు తోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మాఅనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్చి 27న విడుదల కానుంది. ' ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి తొలి పాట వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సెర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సామాజిక మాధ్యమాల వేదికగా సంకేతాలు అందించారు. ఆటలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలు నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. దీనికి రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ–సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.




## సల్మాన్‌తో దిల్‌రాజ్ మూవీ?

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు మరోసారి భారీ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌తో పాటు దిల్ రాజు డ్రీమ్స్ అనే కొత్త విభాగం ద్వారా యంగ్ టాలెంట్‌కి అవకాశాలు కల్పిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల 'గేమ్ ఛేంజర్' ,'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి



ప్యాన్–ఇండియా స్థాయిలో ప్రాజెక్ట్‌లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో పలు బడా హీరోలతో సినిమాలు తెరకెక్కించే ప్రణాళికలో ఉన్న ఆయన, ఈసారి బాలీవుడ్ వైపు దృష్టి సారించారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్‌తో భారీ చిత్రాన్ని నిర్మించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్ టాప్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్నారని వినికిడి. వీరిద్దరి కాంబినేషన్‌లో క్లాస్ టచ్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపుదిద్దుకోనుందని టాక్. ఇప్పటికే సల్మాన్ ఖాన్ స్క్రిప్ట్‌ను విని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభం కానుందని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల ఎంపిక, టెక్నీషియన్ల వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఇక సల్మాన్ రెమ్యునరేషన్ విషయానికి వస్తే .. ఈసారి లాభాల్లో వాటా తీసుకోవడానికి అంగీకరించారని వార్తలు వస్తున్నాయి. దిల్ రాజు ఈ ప్రాజెక్ట్‌ను భారీ బ్జడెట్‌తో నిర్మించాలనుకుంటున్నారని, సినిమాని ప్యాన్–ఇండియా లెవెల్‌లో విడుదల చేయాలనే లక్ష్యంతో ఉన్నారని టాక్. గతంలో 'హిట్', 'జెర్సీ' వంటి సక్సెస్‌ఫుల్ రీమేక్‌లతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న దిల్ రాజు, ఇప్పుడు సల్మాన్ ఖాన్‌తో కలిసి మళ్లీ బాలీవుడ్ మార్కెట్‌లో తన ముద్ర వేయడానికి రెడీ అవుతున్నారు.

## ఆదిసాయికుమార్ శంబాల ట్రైలర్ విడుదల

ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తోన్న చిత్రం 'శంబాల'. మిస్టికల్ థ్రిల్లర్‌గా.. యుగంధర్ ముని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. అర్చన అయ్యర్, శ్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ ముఖ్యపాత్రల్ని పోషించారు. డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. పరమశివుడికి, అసురుడికి మధ్య జరిగిన యుద్ధమే ఈ కథకు మూలం అంటూ సాయికుమార్ వాయిస్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ఇది సైన్స్ ఊహకు అందనిది అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి.




## రోషన్ నటించిన ఛాంపియన్ టీజర్ విడుదల


నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్న చిత్రం 'ఛాంపియన్' స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. స్పోర్ట్స్ నేపథ్యంలో సాగనున్న ఈ సినిమాలో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపిస్తున్నారు. పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' టీజర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేయగా, తాజాగా రిలీజైన టీజర్ సినిమా స్థాయిని పెంచింది. 'ఛాంపియన్' కథ స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్‌లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ అయిన మైఖేల్ సీ. విలియమ్స్ చుట్టూ తిరుగుతుంది. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్‌గా, క్యారెక్టర్‌కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్‌లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్‌తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది. వీరిద్దరి కెమిస్ట్రీ మనసుకు హత్తుకునేలా ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ ? ఈ అన్ని ఎలిమెంట్స్‌ను అద్భుతమైన నారేషన్‌తో ఆకట్టుకున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వండర్‌ఫుల్ విజువల్స్‌ను క్యాప్చర్ చేయగా, మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ టెన్షన్, ఎమోషన్ రెండింటినీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. 'ఛాంపియన్' టీజర్ హిస్టరీ, స్పోర్ట్స్ డ్రామా, లవ్ స్టోరీ, అద్భుతమైన కంటెంట్‌తో సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్‌కు విడుదల కానుంది.




## కథ పాతదే అయినా..జాతర కొత్తది

### అభిమానులకు రవితేజ మాస్ జాతర

ఖాకీ కథలు రవితేజకు బాగా అచ్చొచ్చిన జానర్. 'క్రాక్', 'పవర్', 'విక్రమార్కుడు'.. ఇలా ఆయన కెరీర్‌లో పోలీస్ కథలతో కొట్టిన హిట్లు అనేకం. ఇప్పుడాయన 'మాస్ జాతర' కోసం రైల్వే పోలీస్‌గా మారారు.
లక్ష్మణ్ భేరి (రవితేజ) నిజాయితీ గల రైల్వే పోలీస్. తన కళ్ల ఎదురుగా అన్యాయం జరిగితే.. అది తన పరిధిలోనిది కాకున్నా దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుని మరీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వరంగల్‌లో పని చేసే సమయంలో ఓ మంత్రి కొడుక్కి తనదైన శైలిలో బుద్ధి చెప్తాడు. ఆ తర్వాత తను అల్లూరి జిల్లాలోని అడవివరం రైల్వే స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. కొండల మధ్య ఉండే గిరిజన ప్రాంతాన్ని శివుడు (నవీన్ చంద్ర) శాసిస్తుంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులతో శీలావతి రకం గంజాయిని పండించి.. దాన్ని కోల్‌కతాకు స్మగ్లింగ్ చేస్తుంటాడు. లక్ష్మణ్ ఆ ఊర్లోకి అడుగు పెట్టడంతోనే శివుడికి ఎదురు వెళ్లడం మొదలు పెడతాడు. జిల్లా ఎస్పీ నుంచి మొదలు.. మొత్తం రాజకీయ వ్యవస్థ అండగా ఉన్న శివుడ్ని ఓ మామూలు రైల్వే ఎస్సై ఎలా అడ్డుకున్నాడు? అతని గంజాయి సామ్రాజ్యాన్ని ఎలా కూలదోశాడు?ఈ కథలో తులసి (శ్రీలీల), హనుమాన్ భేరి (రాజేంద్ర ప్రసాద్)ల పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ.




కొత్త దర్శకులు అగ్రతారలతో జట్టు కట్టారంటే చాలు సినీప్రియుల్లో, అభిమానుల్లో ఓ నూతనోత్సాహం కనిపిస్తుంటుంది. తమ అభిమాన కథానాయకుడ్ని ఎంత కొత్తగా తెరపై చూపిస్తారు..? అతనితో ఎలాంటి వినూత్నమైన కథ చెప్పిస్తారనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తుంటుంది. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకునే దర్శకుడు భాను భోగవరపు దీంట్లో రవితేజ పాత్రను వింటేజ్ ఎనర్జీతో పవర్‌ఫుల్‌గా తెరపై ఆవిష్కరించారు. రవితేజ నుంచి కోరుకునే ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ యాక్షన్ అంశాల్ని మేళవిస్తూనే ఆయన ఒకప్పటి బెంచ్ మార్క్ హిట్స్‌ను గుర్తు చేసుకునేలా కొన్ని హైమూమెంట్స్‌ను అందించే ప్రయత్నం చేశారు. అయితే కథలో కొత్తదనం కనిపించలేదు. రవితేజ ఇప్పటికే ఇలాంటి రొటీన్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చాలా చేసేశాడు కదా అని ప్రేక్షకుడికి అనిపిస్తుంది. రవితేజలోని హైఎనర్జీని రుచి చూపిస్తూ మంచి యాక్షన్ సీక్వెన్స్‌తో ఆయన పాత్రను తెరకు పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఆ వెంటనే తన కుటుంబ నేపథ్యాన్ని..
తాతతో ఉన్న అనుబంధాన్ని.. పెళ్లి కాకపోవడానికి వెనకున్న కారణాల్ని ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశారు. శివుడిగా నవీన్‌చంద్ర విలనిజాన్ని.. తన గంజాయి స్మగ్లింగ్ దందాను పరిచయం చేస్తూ కథలో సంఘర్షణకు బీజం వేసిన విధానం ఫర్వాలేదనిపిస్తుంది. హీరో అడవివరంకి ట్రాన్స్‌ఫర్ అవడం.. అక్కడ తనకు శివుడి గ్యాంగ్‌కు మధ్య జరిగే చిన్నపాటి గొడవలతో కథ కాస్త వేగం పుంజుకుంటుంది. శివుడు గంజాయి స్మగ్లింగ్ కోసం రైల్వేని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకోవడం.. దాన్ని అడ్డుకునేందుకు హీరో రంగంలోకి దిగడంతో అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో ఊరి ప్రజలతో హీరో చేసే యాక్షన్ సీక్వెన్స్ థ్రిల్ పంచుతుంది. హీరోని చంపేందుకు శివుడి మామ రంగంలోకి దిగడం.. ఈ క్రమంలో అడవిలో వాళ్ల మధ్య వచ్చే ఫైట్ సీక్వెన్స్ రోమాంచితంగా ఉంటుంది. శివుడి ఇంటికొచ్చి హీరో చేసే విధ్వంసం కూడా థ్రిల్ పంచుతుంది. ప్రీ క్లైమాక్స్‌లో రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్‌గా హనుమాన్ భేరి పాత్రలో రాజేంద్రప్రసాద్ చేసే యాక్షన్ హంగామా అలరిస్తుంది. ఈ సినిమాని పూర్తిగా రవితేజ తన భుజాలపై మోశారు. వింటేజ్ స్టైల్, శ్వాగ్, ఎనర్జీతో లక్ష్మణ్ భేరిగా తెరపై ఆయన చేసిన సందడి.. ÷ట్స్, పాటల్లో చూపించిన హుషారు.. తనదైన కామెడీ టైమింగ్.. అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. శ్రీలీల రవితేజతో కలిసి ఆమె వేసిన హుషారైన స్టెప్పులు మెప్పిస్తాయి. అభిమానులు మెచ్చేలా రవితేజను ఎనర్జిటిక్‌గా చూపించడంలో సఫలమయ్యారు.

## విడుదలకు రెడీగా ఆంధ్ర కింగ్ తాలూకా

ఈ నెలాఖరున 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాని పి. మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలోని చిన్ని గుండెలో అంటూ సాగే మెలోడీ గీతాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాటకు వివేక్ – మెర్విన్ స్వరాలు సమకూర్చగా.. కృష్ణకాంత్ సాహిత్యమందించారు. మెర్విన్ సోలమన్, సత్య యామిని ఆలపించారు. ఈ పాటలో రామ్ – భాగ్యశ్రీల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినూత్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైన ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. దీన్ని ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దానికి ఒకరోజు ముందుగానే ఈ నెల 27న తెరపైకి తీసుకొచ్చేందుకు నిర్మాతలు నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో దీనిపై స్పష్టత రానుంది.




## నార్త్ యూరోప్ లో ఎన్టీఆర్ డ్రాగన్ షూటింగ్!



**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) నవంబర్ 01:**

ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న “డ్రాగన్” సినిమా షూటింగ్ ,ఈ నెల మూడో వారంలో పున ప్రారంభం కానున్నట్లుగా సినీవర్గాలు తెలిపాయి. నార్త్ యూరోప్ లో భారీ యాక్షన్ సన్నివేశాలను షూట్ చేయాలని డైరెక్టర్ నీల్ ప్లాన్ చేసినట్లు పేర్కొన్నాయి మైత్రి మూవీస్ మేకర్స్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటిస్తున్నారు , రవి బసూర్ మ్యూజిక్ అందిస్తున్నారు.

# రేర్ ఎలిమెంట్స్ అన్వేషణలో భారత్

**న్యూఢిల్లీ, నవంబర్1( వెలుతురు):**
ప్రస్తుతం ప్రపంచంలో ఏం నడుస్తుంది అంటే.. ఒకవైపు అమెరికా టారిఫ్‌లు.. ఇంకోవైపు రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ప్రపంచ దేశాల మధ్య పోటీ. ఎందుకంటే వీటి అవసరం అన్ని దేశాలకు ఉంది. కానీ, ఇవి దొరకడం అరుదు. అందుకే వీటిపై ఆధిపత్యం కోసం అమెరికా, చైనా పోటీ పడుతున్నాయి. ప్రస్తుతం చైనా ఆధిపత్యం కొనసాగుతోంది. అయితే ఇందులోకి ఇప్పుడు భారత్ కూడా ఎంటర్ అవుతోంది. రియర్ ఎర్త్ మెటల్స్‌కు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ రికార్డ్ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా విద్యుద్దీకరణ, పునరుత్పాదక విద్యుత్, అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ రంగాల్లో వీటి వినియోగం కీలకంగా మారింది. 2023లో 2 లక్షల మెట్రిక్ టన్నుల డిమాండ్ ఉండగా, 2030 కల్లా 4 లక్షలకు చేరే అవకాశం ఉంది. ఇండస్ట్రీ అవసరాల కారణంగా మెగ్నెట్ తయారీకి అవసరమైన నియోడైమియం, ప్రసియోడైమియం, డిస్ప్రోసియం వంటి రేర్ ఎర్త్ డిమాండ్ 10 శాతం వృద్ధి కనిపిస్తోంది.భారత్‌లో మొత్తం 8.52 మిలియన్ టన్నులు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ నిల్వలు ఉన్నాయి. వీటిల్లో 7.23 మిలియన్ టన్నులు మోనజైట్‌లో, 1.29 మిలియన్ టన్నులు గుజరాత్, రాజస్తాన్‌లోని హార్డ్ రాక్



డిపాజిట్లలో ఉన్నాయి. దేశంలోని తీర ప్రాంతాలైన తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, కేరళ, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, గుజరాత్, జార?ండ్ మొదలైన రాష్ట్రాల్లో ఎక్కువగా ఈ ఖనిజాలు ఉన్నాయి. జాతీయ శాస్త్రీయ సంస్థలు నూతనమైన వెలికితీత, శుద్ధీకరణ పనుల్లో ఉందని ప్రభుత్వం వెల్లడించింది. ఇవి ప్రపంచవ్యాప్తంగా అరుదుగా కనిపిస్తున్నా. ముఖ్యంగా ఉత్పత్తి, శుద్ధీకరణ ఖర్చులు ఎక్కువ. భారత ఖనిజాల్లో లైట్ రేర్ ఎర్త్ అంటే 'ఎల్ఐఆర్' ఇక్స్ట్రాక్టేబుల్‌గా ఉండగా, హెవీ రేర్ ఎర్త్ 'హెచ్ఐఆర్' కావలసినంతగా లభ్యం కావు. తీర ప్రాంతాల్లోని మోనజైట్ ఇసుకల్లో వీటి కొంత భాగం ఉంటుంది. అయినప్పటికీ, భారత్ రిఫైనింగ్, మధ్యవర్తి ఉత్పత్తుల తయారీ వంటి లోతైన వ్యవస్థలు అభివృద్ధి చేయాల్సిన అవసరముంది.భారత్‌లో మైనింగ్, రిఫైనింగ్, అలాయ్ తయారీ, మెగ్నెట్ ప్రాసెసింగ్ రంగాలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. ఇటీవల చైనా దిగుమతి నియంత్రణలు, తీర ప్రాంత నిబంధనలు, అధునాతన యంత్రాలు లేని సమస్యలు భారత్ ప్లాన్‌లను దెబ్బతీశాయ్. కొత్తగా ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్, ప్రైవేట్ పార్టనర్‌షిప్, కజకిస్థాన్‌తో ఒప్పందాలు వంటి చర్యలు భారతానికి డ్రైవ్‌ని ఇస్తున్నాయి.చైనా 49% రిజర్వ్, 69% మైనింగ్, 90% రిఫైనింగ్‌లో ఆధిపత్యం చూపుతోంది. అమెరికా, యూరప్, జపాన్, భారత్ రికవరీ యత్నాలు ప్రారంభించాయి. భారత్‌లో నిల్వలు విస్తృతంగా ఉన్నా, ఉత్పత్తి–శుద్ధీకరణ–మెగ్నెట్ తయారీకి సమయం పడుతుంది. అంతర్జాతీయ ప్రమాణాలు, సాంకేతిక చర్యలు, ప్రైవేట్–పబ్లిక్ భాగస్వామ్యాలతో పైచేయి సాధించే అవకాశాలు ఉన్నాయి. త్వరగా ఉత్పత్తి ప్రారంభిస్తే భారత్ రేర్ ఎర్త్ రంగంలో పూర్తిగా ఆధిపత్యం సాధించకపోయినా కీలక శక్తిగా ఎదిగే అవకాశం ఉంటుంది.

# మావోయిస్టుల దగ్గర 400 కోట్లు... 400 కేజీల బంగారం

**హైదరాబాద్, నవంబర్1( వెలుతురు):**
ఆపరేషన్ కగార్ తర్వత మావోయిస్టులు వరుసగా లొంగిపోతుండటంతో.. వారి దగ్గరున్న కోట్ల నగదు, ఆస్తులు ఎక్కడున్నాయోనని ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా కరోనా సమయంలో ఈ నగదును బంగారం రూపంలోకి మార్చి ఉంటారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. దాదాపు 400 కేజీల బంగారం, రూ.400 కోట్ల నిధులు మావోల వద్ద ఉన్నాయని అంచనా. ఈ నిధుల గుట్టు రట్టు చేసే పనిలో ఈడీ, ఎన్ఐఏ అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఆపరేషన్ కగార్ వల్ల ముఖ్య మావోయిస్టు నేతల నుంచి సాధారణ దళ సభ్యుల వరకు చాలా మంది లొంగి పోతున్నారు. ప్రస్తుతం దేశంలో మావోయిస్టుల సంఖ్య తగ్గుతున్న తరుణంలో అనేక ప్రశ్నలు, అనుమానాలు తెర మీదకు వస్తున్నాయి. వాటిల్లో ముఖ్యమైనవి ఇన్నాళ్లు మావోయిస్టులు సేకరించిన కోట్ల రూపాయల నగదు , ఆస్తులు ఎక్కడ.. ఎవరి ఆధీనంలో ఉన్నాయి.. డంపుల మాటేమిటి అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వీటితో పాటు మరో ఆసక్తికర వార్త తెగ ప్రచారం అవుతోంది. అది ఏంటంటే.. మావోయిస్టులు సేకరించిన వందల కోట్ల రూపాయల నగదును కరోనా



సమయంలో బంగారం రూపంలోకి మార్చారని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. మావోల వద్ద దాదాపు 400 కేజీల బంగారం ఉన్నట్లు తెలుస్తోంది. మరి ఇదంతా ఎక్కడ ఉంది.. ఎలా భద్రపరిచారు అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.గతంలో మావోలు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఒడిశా, మహారాష్ట్ర, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్‌లోని కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తల నుంచి భారీ స్థాయిలోపార్టీ ఫండ్ వసూలు చేశారు. ఆ మొత్తాన్ని కేంద్ర కమిటీకి పంపిస్తుంటారు. అలానే మావోయిస్టు పార్టీకి నిధుల సేకరించేందుకు గాను పెద్ద స్థాయిలో నెట్ వర్క్ ఉందన్న విషయం జాతీయ విచారణ సంస్థ(ఎన్ఐఏ) దర్యాప్తులో వెలుగు చూసింది. ఇప్పుడు మావోయిస్టులకు నిధులు అందకుండా పూర్తి స్థాయిలో కట్టడి చేసినా సరే వారి వద్ద ఉన్న నిధులతో మరో ఐదారు సంవత్సరాలు పార్టీని నడపొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కానీ అప్పటి వరకు మావోలు బతికి ఉండే అవకాశం లేక.. వరుసగా లొంగిపోతున్నారు.మావోయిస్టులు తమకు అందిన డబ్బును రెండు రకాలుగా మార్చినట్లు ఎన్ఐఏ అధికారులు గుర్తించారు. ప్రధానంగా పార్టీ సానుభూతిపరులు,వారి కుటుంబ సభ్యులు, బంధువుల పేరటి బ్యాంక్ అకౌంట్స్ తెరిచి వాటిల్లో డిపాజిట్ చేయడంతో పాటు.. కొందరి పేరు మీద కంపెనీలు.. మరి కొన్ని సార్లు డొల్ల కంపెనీలు ఏర్పాటు చేసి కోట్ల రూపాయలు జమ చేశారని తెలుస్తోంది. మిగిలిన నగదును బంగారం రూపంలోకి మార్చేశారని అధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతం మావోయిస్టు పార్టీ దగ్గర.. దాదాపు రూ.400 కోట్ల నిధులు ఉంటాయని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలానే 400 కేజీల బంగారం నిల్వలు కూడా ఉండొచ్చని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఆ బంగారం అంతా అడవుల్లోని డంపుల్లో ఉందా.. లేదంటే బయట ఎక్కడైనా దాచారా అనే అనే అంశంపై కేంద్ర, రాష్ట్ర నిఘా వర్గాలు దృష్టి సారించాయి. ఇప్పటికే ఈడీ అధికారులు పలు రాష్ట్రాల్లో పలువురిని అదుపులోకి తీసుకుని విచారించగా.. వారితో పాటు వారి కుటుంబ సభ్యుల ఖాతాలో భారీ ఎత్తున నగదు డిపాజిట్ చేసినట్లు గుర్తించారు. అలానే లొంగిపోతున్న మావోయిస్టుల తమ దగ్గర ఉన్న ఆయుధాల గురించే కాక నగదు గురించి కూడా లెక్కలు చెప్పాకే బయటకు వస్తున్నారని తెలుస్తోంది.

# తొక్కిసలాట ఘటనపై పవన్ దిగ్భ్రాంతి

**- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**



**అమరావతి, నవంబర్1( వెలుతురు):**
శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం దగ్గర చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కార్తీక మాసంలోని ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను.. ఈ విషాదకర ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేశాం.. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశర చేసింది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ హామీ ఇచ్చారు. ఇక, ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతామని పవన్ కళ్యాణ్ తెలిపారు. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది.. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచిస్తున్నాను.. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి.. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి.. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అంచనాకు వచ్చినప్పుడు పోలీసు బందోబస్తుతో పాటు మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.

# తొక్కిసలాట ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

**- కూటమి ప్రభుత్వ వైఫల్యంగా విమర్శలు**



**అమరావతి, నవంబర్1( వెలుతురు):**
శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై మాజీ సీఎం వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విచారకరం.. మీడియాలో సమాచారం మేరకు 10 మంది వరకు మరణించారని తెలుస్తోంది.. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించాలి.. సహాయ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని మా పార్టీకి చెందిన నాయకులను ఆదేశించాను.. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు మరణించారు.. అలాగే, సింహాచలంలో జరిగిన దుర్ఘటనలో మరో ఏడుగురు మరణించారు.. ఇప్పుడు కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట కారణంగా ఇప్పటి వరకూ 10 మంది మరణించారని మీడియా ద్వారా సమాచారం వస్తోంది అని జగన్ అన్నారు. ఇక, ఈ 18 నెలల కాలంలో వరుసగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ కూటమి ప్రభుత్వం సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదన్నది అర్థం అవుతోంది అని మాజీ సీఎం జగన్ పేర్కొన్నారు. పూర్తి నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ భక్తుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు.. చంద్రబాబు అసమర్థ పాలనకు నిదర్శనం ఇది అని విమర్శించారు. ఇకనైనా కళ్లుతెరిచి తప్పులను సరిదిద్దుకోవాలని తెలిపారు.

# బీహార్ లో పోటాపోటీ హామీలు

**పాట్నా, నవంబర్1( వెలుతురు):**




బీహార్ రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రచారంలో మరింత వేగాన్ని పెంచాయి. ఓటర్లను ఆకర్షించడానికి.. వారి మనసు దోచుకోవడానికి హామీల వర్షం కురిపిస్తున్నాయి. శుక్రవారం బీహార్ లోని అధికార ఎన్డీఏ ఎన్నికల మేనిఫెస్టోను ఆవిష్కరించింది. ఎన్డీఏ కూటమి ఎన్డీఏ బీహార్ వలస కార్మికులను దృష్టిలో పెట్టుకొని మేనిఫెస్టో రూపొందించినట్టు కనిపిస్తోంది. కోటి ప్రభుత్వ ఉద్యోగాలను సృష్టిస్తామని హామీ ఇవ్వడం ఈ మేనిఫెస్టోలో ప్రధాన అంశం. పేదలకు పంచామృతం పేరుతో ఉచితరేషన్ అందించనుంది. 5 లక్షల విలువైన ఉచిత చికిత్స పేదలకు అందించనుంది. 50 లక్షల వరకు పక్కా గృహాలను నిర్మించనుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ఆర్థిక సహాయాన్ని 6000 నుంచి 9000 వరకు పెంచనుంది. మత్స్యకారులకు ప్రతి ఏడాది 4500 నుంచి 9000 వరకు సహాయం అందిస్తుంది. అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర చెల్లిస్తుంది. ప్రతి జిల్లాలో ఒక ఫ్యాక్టరీని నిర్మిస్తుంది. 10 కొత్త పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తుంది. రాష్ట్రంలో ఏడు ఎక్స్ ప్రెస్ హైవే లను నిర్మించనుంది. దాదాపు 3600 కిలోమీటర్ల వరకు రైల్వే ట్రాక్ లను అభివృద్ధి చేస్తుంది. కేజీ నుంచి పీజీ వరకు ఉచితంగా విద్య అందిస్తుంది. ఎస్సీ విద్యార్థులకు ప్రతి నెల 2000 ఉపకార వేతనం చెల్లిస్తుంది. ఈ బీసీ కేటగిరిలో ఉన్న విద్యార్థులకు 10 లక్షల వరకు సహాయం అందిస్తుంది. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేస్తుంది. స్కూల్స్ అప్ గ్రేడేషన్ కోసం 5000 కోట్లు ఖర్చు చేస్తుంది. కోటి మంది మహిళలను లక్ పతి దీదీ లుగా మార్చనుంది. మహాకూటమి కూడా భారీగానే హామీలను తన మేనిఫెస్టోలో రూపొందించింది. అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయనుంది. ఐటీ పార్కులు, సెజ్ లు, డెయిరీ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఐదు కొత్త ఎక్స్ప్రెస్ హైవే లను నిర్మించనుంది. ప్రతి ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తుంది. తొలి కేబినెట్ భేటీలో దీనిపైన స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుంది. 20 నెలల్లోనే ఈ ప్రక్రియ పూర్తి చేస్తుంది. జీవికా దీదీ లను పర్మినెంట్ చేస్తుంది. నెలకు 30,000 వరకు వేతనం చెల్లిస్తుంది. ఇవే కాకుండా పాఠశాలల ఆధునికీకరణ.. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం.. మహిళా సంఘాలకు రుణాలు.. విద్యార్థులకు ఉపకార వేతనాలు.. సంక్షేమ పథకాలతో జంబో మేనిఫెస్టోను కూటమి విడుదల చేసింది.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com